


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :53 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ 25 మంగళవారం నవంబర్ 2025



# సినిమా హాల్లో పగటి పూట దోపిడి

- 'ఐబొమ్మ' రవికి జనం ఎందుకు జై కొడుతున్నారు?
- రీల్ హీరోలు... రియల్ దోపిడీదారులు?
- థియేటర్లో పాప్‌కార్న్ రూ. 400, కూల్ డ్రింక్ రూ. 200!
- ఇది వ్యాపారమా? పగటి పూట దోపిడీనా?
- దొంగలు ఏసీ గదుల్లో ఉన్నారు.. ఐబొమ్మ రవి జైల్లో ఉన్నాడు!"
- థియేటర్ల దోపిడీపై తీన్మార్ మల్లన్న నిప్పులు



థియేటర్లో పాప్‌కార్న్ రూ. 400, కూల్ డ్రింక్ రూ. 200! ఇది వ్యాపారమా? పగటి పూట దోపిడీనా?
తెర మీద నీతులు చెప్పే "సో కాల్డ్ హీరోల" థియేటర్లలోనే ఈ అరాచకం ఎక్కువ. అందుకే సామాన్యుడు థియేటర్ వదిలేసి 'ఐబొమ్మ' రవికి జై కొడుతున్నాడు.దోపిడీ ఆపండి.. లేదా థియేటర్లు మూసుకోండి! దొంగలు ఏసీ గదుల్లో ఉన్నారు.. ఐబొమ్మ రవి జైల్లో ఉన్నాడు!" - థియేటర్ల దోపిడీపై తీన్మార్ మల్లన్న నిప్పులు.






అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్:

ఒకప్పుడు సినిమా అంటే సామాన్యుడి వినోదం. వారం అంతా కష్టపడి, ఆదివారం భార్యాపిల్లలతో కలిసి వందల్లో పనికానిచ్చేసే చిన్నపాటి ఆనందం. కానీ ఇప్పుడు? ఇప్పుడు సినిమాకు వెళ్లాలంటే ఒక మధ్యతరగతి జీవి గుండె దడదడలాడుతోంది. కారణం టికెట్ రేట్లు కాదు... థియేటర్ క్యాంటీన్లలో జరుగుతున్న నిలువు దోపిడీ!

పాప్‌కార్న్ రేటు... టికెట్ కంటే డబుల్

థియేటర్లోకి వెళ్లే సామాన్యుడిని నిర్వాహకులు ఒక వినియోగదారుడిలా కాకుండా, దొరికినంత దోచుకునే బకరాగా చూస్తున్నారు.బయట మార్కెట్లో రూ. 20 ఉండే కూల్ డ్రింక్ లేదా వాటర్ బాటిల్, లోపల రూ. 100 దాటుతోంది. పది రూపాయల ముక్కజొన్న పొత్తుని, మెషీన్లో వేసి 'పాప్‌కార్న్' అని పేరు పెట్టి రూ. 300 నుండి రూ. 500 వరకు అమ్ముతున్నారు.ఇంటి నుండి తెచ్చుకున్న స్నాక్స్ అనుమతించరు. లోపల కొందామంటే ఆస్తులు అమ్ముకోవాలి.నిర్వాహకులను ప్రశ్నిస్తే.. "ఇష్టం ఉంటే కొను.. లేకపోతే మాను" అన్నట్లుగా మితిమీరిన ప్రవర్తన.ఇది కేవలం వ్యాపారం కాదు, సామాన్యుడి జేబుకి చిల్లులు పెట్టే ఆర్గనైజ్డ్ క్రైమ్ లా మారుతోంది.

8

## 50 శాతం పరిమితి దాటేందుకు రాజ్యాంగ సవరణ అవసరం

**రిజర్వేషన్ల పరిమితిపై యనమల రామకృష్ణుడు వ్యాఖ్యలు**
**ఇదే నిజమైన సామాజిక న్యాయమని స్పష్టీకరణ**



రిజర్వేషన్లు 50 శాతం పరిమితికి మించరాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో, బలహీన వర్గాలకు మేలు జరగాలంటే రాజ్యాంగ సవరణ ఒక్కటే మార్గమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అభిప్రాయపడ్డారు. రాజ్యాంగ సవరణ జరిగినప్పుడే దేశంలో నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

2

# ఏలూరు జిల్లాలో డిప్యూటీ సీఎం పవన్ పర్యటన

**నరసింహాస్వామి ఆలయం సందర్శన**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

ఏలూరు,నవంబరు 24

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏలూరు జిల్లాలోని కొయ్యలగూడెం, ద్వారకాతిరుమల మండలాల్లో సుడిగాలి పర్యటనలు చేశారు. ప్రత్యేక విమానంలో రాజమండ్రి చేరుకున్న ఆయన అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కొయ్యలగూడెం మండలం రాజవరం చేరుకున్నారు. పొంగుటూరు లక్కవరం మధ్య నిర్మిస్తున్న రహదారి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు డిప్యూటీ సీఎంకు వినతి పత్రాలు అందించారు. అనంతరం ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురానికి చేరుకొని సుందరగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌కు అధికారులు, ఆలయ సిబ్బంది పూర్ణ కుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారికి పవన్ కల్యాణ్ పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఐఎస్ జగన్నాథపురం గ్రామం నుంచి సుందరగిరి కొండపైకి వెళ్లే రహదారితో పాటు, ఆలయ ప్రదక్షిణ మండప పనులకు పవన్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నూతనంగా చేపట్టిన మ్యాజిక్ డ్రైన్ పనులను డిప్యూటీ సీఎం పరిశీలించారు. ఇక, పవన్ పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. అయినా పవన్ కల్యాణ్‌ని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజల పెద్ద ఎత్తున ప్రాంతానికి తరలి వచ్చారు. గత ఏడాది డిసెంబర్‌లో ఐఎస్ జగన్నాథపురం లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరో మారు స్వామి వారి దర్శనానికి రావడం, ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు గ్రామంలో పలు అభివృద్ధి పనులను చేపట్టడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కల్యాణ్ పర్యటనకు జిల్లా ఇంఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు.





## పార్టీ ఉంటేనే మనకు గుర్తింపు -: అనిత

2

- టీడీపీ ఉంటేనే నాయకులకు గుర్తింపు ఉంటుందన్న అనిత
- అధికారం వచ్చిందని ఎవరూ నిర్లక్ష్యంగా ఉండొద్దని సూచన
- స్థానిక ఎన్నికల్లో కూటమి గెలుపునకు కృషి చేయాలని పిలుపు



# ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష

**రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్ జారీకి నిర్ణయం**

రాష్ట్రంలో సుపరిపాలన అందించే దిశగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర సేవలను మరింత పారదర్శకంగా ప్రజలకు చేరవేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక విప్లవాత్మకమైన అడుగు ముందుకు వేసింది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి, వారి సమగ్ర సమాచారంతో కూడిన 'స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్'ను జారీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. 'ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం' (ఎఫ్‌బీఎంఎస్) అమలు ద్వారా కుటుంబ సాధికారిత సాధించాలని ఆయన స్పష్టం చేశారు.

2

# మా పంచసూత్రాలు చూసి జగన్ ఏడుస్తున్నారు

**-జగన్‌కు కుట్రలు, ఈర్ష్య పెరిగిపోయాయన్న మంత్రి అనగాని**

**-కూటమి పాలనలో రైతుల సంతోషాన్ని చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శ**



పంచసూత్రాలతో రైతులను ప్రపంచ మార్కెట్‌తో పోటీపడేలా చేస్తామని వ్యాఖ్య వైసీపీ అధినేత జగన్ కు కుట్రలు, కుతంత్రాలతో పాటు ఈర్ష్య, అసూయ కూడా పెరిగిపోతున్నాయని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులు సంతోషంగా ఉండటాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం రైతుల సాధికారత కోసం 'పంచసూత్రాలు' అమలు చేస్తుంటే, వారి మంచిని చూడలేక జగన్ ఏడుస్తున్నారని ఆయన మండిపడ్డారు. జగన్ పాలనలో రైతులకు అండగా నిలిచిన దాఖలాలు లేవని, వారిని ఆత్మహత్యల వైపు నెట్టారని ఆరోపించారు. రైతుల ఆత్మహత్యలే ఆయన పాలనకు నిదర్శనమని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న పంచసూత్రాల ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తామని అనగాని భరోసా ఇచ్చారు. రైతులు తాము పండించిన ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్‌లో పోటీ పడే స్థాయికి ఎదుగుతారని ధీమా వ్యక్తం చేశారు. రైతుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుతుంటే, జగన్ ఓర్వలేకే విమర్శలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు.

# భారత్ అమ్ములపొదిలో 'నిశ్శబ్ద వేటగాడు'

భారత నౌకాదళం తన అమ్ములపొదిలో మరో శక్తిమంతమైన ఆయుధాన్ని చేర్చుకుంది. తీర ప్రాంతాల్లో శత్రు జలాంతర్గాములను గుర్తించి, వాటిని ధ్వంసం చేయడమే లక్ష్యంగా రూపొందించిన 'మాహె' శ్రేణిలోని తొలి యుద్ధ నౌక ఐఎన్ఎస్ మాహెను నేడు లాంఛనంగా ప్రారంభించింది. అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఈ యాంటీ-సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో-వాటర్ క్రాఫ్ట్ (%ూాాఔ-ాఔజ%) రాకతో భారత తీర రక్షణ సామర్థ్యం, జలాంతర్గాములను వేటాడే శక్తి గణనీయంగా పెరగనుంది. దీనిని దేశీయంగా నిర్మించిన సరికొత్త తరం తీరప్రాంత యుద్ధ నౌకగా నేవీ అభివర్ణించింది.
ఈ యుద్ధ నౌక నిర్మాణం 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తికి నిలువుటద్దం పడుతోంది. ఇందులో 80 శాతానికి పైగా స్వదేశీ పరికరాలు, సాంకేతికతను వినియోగించారు. కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (CSL) దీన్ని నిర్మించింది. ఈ ప్రాజెక్టు.. నౌకా నిర్మాణ రంగంలో భారత్ సాధించిన ప్రగతికి, వ్యవస్థల అనుసంధానంలో మనకున్న నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. తీరానికి సమీపంలో ఉండే జలాల్లో వేగంగా, శత్రువుల కంటపడకుండా, అత్యంత కచ్చితత్వంతో కార్యకలాపాలు నిర్వహించేలా దీనిని ప్రత్యేకంగా డిజైన్ చేశారు. ఐఎన్ఎస్ మాహెను ప్రధానంగా తీర ప్రాంతాల్లోని లోతు తక్కువ నీటిలో ఆపరేషన్ల కోసం రూపొందించారు. పెద్ద యుద్ధ నౌకలు వెళ్లలేని ఇరుకైన జలాల్లో ఇది సులువుగా కదలగలదు. యాంటీ-సబ్‌మెరైన్ ఆపరేషన్లతో పాటు, తీరప్రాంత గస్తీ, సముద్ర గర్భంలో మైన్‌లను అమర్చడం, నీటి అడుగున నిఘా వంటి కీలక బాధ్యతలను ఇది సమర్థంగా నిర్వర్తిస్తుంది. దీని పొడవు 78 మీటర్లు కాగా, సుమారు 1,100 టన్నుల బరువును మోయగలదు. గంటకు 25 నాట్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించే ఈ నౌక, ఒకసారి ఇంధనం నింపుకుంటే 1,800 నాటికల్ మైళ్ల దూరం ప్రయాణించి, 14 రోజుల పాటు నిరంతరాయంగా విధుల్లో పాల్గొనగలదు. దాదాపు నిశ్శబ్దంగా ప్రయాణించే దీన్ని 'సైలెంట్ హంటర్' గా పిలుస్తారు. ఈ నౌకలో అత్యాధునిక స్వదేశీ ఆయుధ వ్యవస్థలను అమర్చారు. ఇంటిగ్రేటెడ్ కంబాట్ మేనేజ్‌మెంట్ సూట్, డీజిల్ ప్రొపల్షన్, అడ్వాన్స్‌డ్ పవర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, మీడియం-ఫ్రీక్వెన్సీ సోనార్, మల్టీ-ఫంక్షన్ సర్వైలెన్స్ రాడార్ వంటివి ఇందులో ఉన్నాయి. తేలికపాటి టార్పెడోలు, మల్టీ-రోల్ రాకెట్ లాంచర్లు, స్వీయ రక్షణ కోసం రిమోట్ కంట్రోల్డ్ 30 ఎంఎం గన్‌తో పాటు, మైన్‌లను అమర్చేందుకు ప్రత్యేక రైళ్లను కూడా అమర్చారు. మలబార్ తీరంలోని చారిత్రక పట్టణమైన మాహె పేరును ఈ నౌకకు పెట్టారు. దీని చిహ్నంపై కలరిపయట్టు యుద్ధ విద్యలో ఉపయోగించే 'ఉరుమి' అనే వంగే కత్తి చిత్రాన్ని ముద్రించారు. ఇది చురుకుదనాన్ని, కచ్చితత్వాన్ని, ప్రాణాంతకమైన సామర్థ్యాన్ని సూచిస్తుంది. ఈ నౌక లక్షణాలు కూడా అవేనని నేవీ అధికారులు తెలిపారు. కొచ్చిన్ షిప్‌యార్డ్ నుంచి నౌకాదళం ఆర్డర్ చేసిన ఎనిమిది నౌకల్లో ఇది మొదటిది. మిగిలిన ఏడు నౌకలు 2027 నాటికి నేవీలో చేరనున్నాయి. ఈ శ్రేణి నౌకలు పూర్తిస్థాయిలో విధుల్లోకి చేరాక, పాతబడిన అభయ్-క్లాస్ కార్వెట్‌ల స్థానాన్ని భర్తీ చేస్తాయి. తద్వారా హిందూ మహాసముద్ర ప్రాంతంలో, వ్యూహాత్మక తీర మండలాల్లో పనిచేసే శత్రు జలాంతర్గాములను గుర్తించి, నాశనం చేసే భారత సామర్థ్యం మరింత బలోపేతం కానుంది.

# ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష

సోమవారం నాడు సచివాలయంలో ఎఫ్‌బీఎంఎస్‌పై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, పౌర సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి, ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చవచ్చని అన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి సాంకేతిక వెన్నెముకగా రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) ఆధ్వర్యంలోని డేటా లేక్‌ను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్నే ప్రామాణికంగా తీసుకుని ఇతర శాఖలు కూడా వాడుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు వచ్చే ఏడాది జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ ఫ్యామిలీ కార్డులను పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ కార్డులో దాదాపు 25 రకాల వివరాలతో పాటు 'పీ4' లాంటి అంశాలను కూడా పొందుపరచాలని సూచించారు. కుటుంబంలోని సభ్యుల వ్యాక్సినేషన్ వివరాలు, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ పత్రం, పౌష్టికాహార స్థితి, రేషన్ కార్డు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, వృద్ధులు, వితంతువులకు అందే పెన్షన్ల వరకు అన్ని వివరాలను ఈ కార్డు ద్వారా ట్రాక్ చేసేలా వ్యవస్థను రూపొందించాలని అన్నారు. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాలకు మాత్రమే ఈ వ్యవస్థను పరిమితం చేయవద్దని, పౌరులకు సంబంధించిన స్టాటిక్, డైనమిక్ డేటాను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ, వారి జీవితంలోని ప్రతి దశలో ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. కొన్ని పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లను ఈ వ్యవస్థ ద్వారా అధిగమించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు నిరంతరం అప్‌డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆధార్ సహా అన్ని వివరాలు ఈ ఒక్క కార్డు ద్వారానే తెలిసేలా పటిష్టమైన వ్యవస్థను సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. 2026 జనవరి నాటికి పూర్తి సమాచారాన్ని క్రోడీకరించి, జూన్ నాటికి కార్డుల పంపిణీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఆర్థిక, వైద్యారోగ్య, గ్రామవార్డు సచివాలయ, పురపాలక, ప్రణాళికా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

హైదరాబాద్,నవంబర్24
జీహెచ్ఎంసీ ఎన్నికలు ఎప్పుడు పెట్టినా సిద్ధంగా ఉండాలనిబీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అలాగే మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో బల్దియాలోని సమస్యలు ప్రస్తావించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పారిశ్రామిక భూముల అమ్మకంపై నిలదీయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులతో తెలంగాణ భవన్‌లో భేటీ అయ్యారు. మంగళవారం జరుగనున్న గ్రేటర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం, జీహెచ్ఎంసీ ఎన్నికలకు సన్నద్ధతపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లకు వివిధ అంశాలపై కేటీఆర్ మార్గదర్శనం చేశారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఎలాంటి అవినీతికి తావు లేకుండా అద్భుతంగా పదవీకాలం పూర్తి చేసుకోబోతున్నారని పార్టీ తరపున వారికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా రెండోసారి జీహెచ్ఎంసీలో గెలిచిన తర్వాత కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతమైన సేవలను అందించిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రజలు పార్టీకి ప్రతిపక్షంగా బాధ్యత ఇచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఉన్న కార్పొరేటర్లు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేసిన తీరును అభినందించారు. మొన్నటికి మొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కార్పొరేటర్లు బాధ్యతాయుతంగా ఎన్నికలను పోరాడిన విధానంపై అభినందనలు తెలిపారు. పార్టీ వెంటే నిలబడిన ప్రతి ఒక్క కార్పొరేటర్‌కి భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. కార్పొరేటర్లు భవిష్యత్తులో జరిగే ఎన్నికను తమ ఎన్నికగా తీసుకొని పార్టీ అందరినీ తిరిగి గెలిపించుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్పొరేటర్లకి రానున్న కాలంలో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

# అయ్యప్ప దేవాలయం వద్ద అన్నదానం

అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి:
డివిజన్ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఇమ్మడి శ్రీనివాస్ గుప్తా, ఇమ్మడి విశ్వనాథం రామ్ గుప్తా లు అన్న ప్రసాదం జరిపించారు. అంతకుముందు స్వామివారికి విశేష రీతిలో పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, మాజీ జెడ్పిటిసి, శ్రీనివాస్ గుప్తా, శ్రీధర్ గుప్తా, ప్రభాకర్ గుప్తా, సుధాకర్ గుప్తా, కొండ ఆనంద్ గుప్తా, మిర్యాలచంద్రశేఖర్ తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎట్టకేలకు తప్పిన ఇబ్బందులు

## -సంతోషం వ్యక్తం చేస్తున్న వాహనదారులు

అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి:
డివిజన్ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలోని ప్రధాన చౌరస్తా పై ఇటీవల నూతనంగా బీటీ వేయడంతో వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి కావడం వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే నర్సాపూర్ పట్టణంలోని ప్రధాన చౌరస్తా రోడ్డు అధ్వానంగా తయారయింది. అంతేగాక ఇటీవల కురిసిన వర్షాలకు మొత్తం గుంతలమై ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈరహదారిగుండాప్రయాణించాలంటే వాహనదారులు ఎంతో ఇబ్బంది పడేవారు. సంబంధితఉన్నతాధికారుల చొరవతో చౌరస్తాపై బీటి వేయడంతో ప్రమాదాలు తప్పినట్టు అయింది. అంతేగాకవాహనదారులు సైతం సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# నటించిన ప్రతి పాత్రలో ధర్మేంద్ర జీవించారు

భారత సినీ దిగ్గజం, ప్రముఖ నటుడు ధర్మేంద్ర మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణంతో భారత చలనచిత్ర పరిశ్రమలో ఒక శకం ముగిసిందని అభివర్ణించారు. ధర్మేంద్ర కేవలం ఒక గొప్ప నటుడు మాత్రమే కాదని, ఆయన నిరాడంబరత, వినయానికి ప్రతీక అని కొనియాడారు. ఈ విచారకరమైన సమయంలో ఆయన కుటుంబసభ్యులకు, స్నేహితులకు, అసంఖ్యాక అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ తన సంతాప సందేశాన్ని విడుదల చేశారు. "ధర్మేంద్ర జీ మరణం భారత సినిమాలో ఒక శకం ముగింపు. ఆయన ఒక ఐకానిక్ ఫిల్మ్ పర్సనాలిటీ. ప్రతి పాత్రకు తన అద్భుతమైన నటనతో జీవం పోసి, ఆకట్టుకున్నారు. ఆయన పోషించిన విభిన్న పాత్రలు అసంఖ్యాక ప్రజల హృదయాలను హత్తుకున్నాయి. ధర్మేంద్ర జీ తన నిరాడంబరత, వినయం, ఆప్యాయతతో కూడా ఎంతగానో గౌరవాభిమానాలు పొందారు. ఈ విషాద సమయంలో, నా ఆలోచనలు ఆయన కుటుంబం, స్నేహితులు, అసంఖ్యాక అభిమానులతో ఉన్నాయి. ఓం శాంతి" అని ప్రధాని పేర్కొన్నారు. ధర్మేంద్ర తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో ఎన్నో మరపురాని పాత్రలతో ప్రేక్షకులను అలరించారని, ఆయన లేని లోటు తీర్చలేనిదని మోదీ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

# ముఖ్యమంత్రి మార్పుపై తుది నిర్ణయం కేంద్ర నాయకత్వంపై ఆధారపడి ఉంటుంది

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై ఊహాగానాలు వినిపిస్తున్న వేళ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ అధిష్ఠానం ఆదేశిస్తే ఐదేళ్లు తాను ముఖ్యమంత్రిగా కొనసాగుతానని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, ముఖ్యమంత్రి మార్పుపై తుది నిర్ణయం పార్టీ కేంద్ర నాయకత్వం తీసుకుంటుందని అన్నారు. అధిష్ఠానం తీసుకునే నిర్ణయాన్ని తాను, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తప్పనిసరిగా ఆమోదించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కొద్ది రోజుల క్రితం ఐదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని సిద్ధరామయ్య ప్రకటించినప్పటికీ, తాజాగా అధిష్ఠానం నిర్ణయం శిరోధార్యమని చెప్పడం చర్చనీయాంశమైంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందిన తర్వాత సిద్ధరామయ్య, డీకే శివకుమార్ చెరో రెండున్నరేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారనే ప్రచారం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తయిన నేపథ్యంలో, డీకే శివకుమార్ వర్గం ఎమ్మెల్యేలు ఆయన ముఖ్యమంత్రి అవుతారనే తరహాలో వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇటీవల అధిష్ఠానాన్ని ఒప్పించేందుకు వారు ఢిల్లీకి వెళ్లినట్టు ప్రచారం జరిగింది

# పార్టీ ఉంటేనే మనకు గుర్తింపు: అనిత

తెలుగుదేశం పార్టీ ఉంటేనే నాయకులుగా మనలాంటి వారికి గుర్తింపు ఉంటుందని, అధికారం చేతికి వచ్చిందన్న నిర్లక్ష్యం ఎవరిలోనూ ఉండకూడదని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం సారిపల్లిపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమం ప్రారంభంలో జిల్లా అధ్యక్షుడు తాతయ్య బాబుతో కలిసి మంత్రి అనిత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, నూతన కమిటీల సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "గత ప్రభుత్వ పాలనలో ఎన్నో అవమానాలు, కష్టాలు ఎదుర్కొన్న కార్యకర్తల సమష్టి కృషితోనే నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కష్టపడి పనిచేసే వారికే పార్టీలో ప్రాధాన్యత ఉంటుంది. పదవులను అలంకరణగా కాకుండా బాధ్యతగా భావించాలి" అని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే స్ఫూర్తితో పనిచేసి కూటమి అభ్యర్థుల విజయం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే నర్సీపట్నం అడ్డు రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల నాటికి నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి ఉద్యోగం కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు

# 50 శాతం పరిమితి దాటేందుకు రాజ్యాంగ సవరణ అవసరం

ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాల్సిందిగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు యనమల విజ్ఞప్తి చేశారు. సమాజంలో అసమానతలను రూపుమాపడంలో ప్రభుత్వాల పాత్ర కీలకమని ఆయన గుర్తుచేశారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారానే ఇది సాధ్యపడుతుందని సూచించారు. ఈ రెండు రంగాలను బలోపేతం చేయడం వల్ల మానవ వనరులు అభివృద్ధి చెందుతాయని, తద్వారా ప్రజల మధ్య ఆర్థిక, విద్య, ఆరోగ్యపరమైన అంతరాలు తగ్గుముఖం పడతాయని యనమల వివరించారు. బలహీన వర్గాల అభ్యున్నతి దిశగా ప్రభుత్వాలు ఈ అంశాలపై దృష్టి సారించాలని ఆయన కోరారు

# ఎన్టీఆర్ ప్రభావం వల్లే నాపై మరక పడలేదు:

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రస్తుత రాజకీయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాలు కలుషితమైపోయాయని, విలువలు కనుమరుగవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత అవినీతిమయమైన రాజకీయాల్లో తనపై ఎలాంటి మరక పడకుండా ఉన్నానంటే, దానికి స్ఫూర్తి దివంగత నేత ఎన్టీ రామారావేనని స్పష్టం చేశారు. ఈరోజు ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. తన రాజకీయ జీవితంపై ఎన్టీఆర్ ప్రభావం చాలా ఉందని తుమ్మల అన్నారు. 1983 నుంచి ఆయన అడుగుజాడల్లోనే నడుస్తున్నానని తెలిపారు. "ఎన్టీఆర్ శిష్యుడు ఎవరు అంటే తుమ్మల" అనేలా పేరు తెచ్చుకున్నానని భావోద్వేగానికి గురయ్యారు. రాముడి పాదాల చెంత ఎన్టీఆరే స్వయంగా తనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన క్షణాలను గుర్తుచేసుకున్నారు. ఆయన నుంచే నిజాయతీ, నిబద్ధతతో రాజకీయాలు చేయడం నేర్చుకున్నానని వెల్లడించారు. రాష్ట్ర, జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నానని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, అంతకుముందు మంత్రి తుమ్మల తెలంగాణ రైతులకు శుభవార్త చెప్పారు. అర్హులైన రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని త్వరలోనే జమ చేయనున్నట్లు ప్రకటించారు. రెండు విడతల్లో, ప్రతీ సీజన్‌కు రూ.6,000 చొప్పున ఈ సాయం అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# మాదకద్రావ్యాల నిర్మూలనకు యువత నడుం బిగించాలి

**- డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్ ఇంచార్జి మిడతపల్లి గణపతి**







అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

గంజాయి, డ్రగ్స్, మధ్యపానాలతో యువత జీవితం చెడిపోకుండా మాదకద్రావ్యాల నిర్మూలనకు యువత నడుం బిగించాలని, ప్రతి ఒక్కరూ ఉద్యమంలా ముందుకు రావాలని డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్ ఇంచార్జి మిడతపల్లి గణపతి అని పిలుపునిచ్చారు. నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా హెూలీ క్రాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్య నిర్మూలన అవగాహన సదస్సు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పిఎం జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్ ఇంచార్జి మిడతపల్లి గణపతి హాజరై విద్యార్థులకు మాదకద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "దేశ భవిష్యత్తును నిర్మించాల్సిన యువత, ఆల్కహాల్, మాదకద్రవ్యాల వలలో పడటం అత్యంత ఆందోళనకరం అన్నారు. గంజాయి, డ్రగ్స్, మధ్యపానాలతో యువత జీవితం చెడిపోకుండా ప్రతి ఒక్కరూ ఉద్యమంలా ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు. సినిమాలు, సోషల్ మీడియా వంటి ప్రభావాలతో యువత డ్రగ్స్ వైపు ఆకర్షితులవడం విచారకరమని పేర్కొన్నారు, ఒత్తిడి నివారణకు యోగా, ధ్యానం, క్రీడలు వంటి ఉత్తమ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. కళాశాలలు/పాఠశాలలు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలను ప్రోత్సహించడం అవసరమని తెలిపారు. మత్తు పదార్థాల బారినపడిన వారికి భరోసాగా ఐలాపురంలో ఏర్పాటు చేసిన డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా నిపుణుల పర్యవేక్షణలో ఉచిత వైద్యం, కౌన్సిలింగ్ అందిస్తామని తెలియజేసారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులు "మాదకద్రవ్య ముక్త సమాజం" కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్ కో-ఆర్డినేటర్లు నల్లగట్టు ఉపేందర్, కంది కావేరి, హెూలీ క్రాస్ ప్రతినిధులు ఎరకలి జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ, ఇంచార్జ్ సునీత, పాఠశాల యాజమాన్యం శ్రీనివాస్ రెడ్డి, మంజుల, పుష్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు

# వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం

**- జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ లో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి వెల్లడి - పాల్గొన్న కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**









అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీస్తూ, వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని విజయ మేరీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్, ఇన్ స్పైర్ ప్రదర్శనను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి సైన్స్ ఫేర్ లో విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శన నమూనాలను ఎంతో ఆసక్తితో తిలకించారు. సుస్థిర అభివృద్ధి, లాభదాయకమైన కూరగాయల పంటల సాగు, సోలార్ వినియోగం, పర్యావరణ పరిరక్షణకు ఉపకరించే సాధనాలు, కాలుష్య నియంత్రణ, ఆరోగ్యకరమైన ఆహారం తదితర అంశాలపై సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను జోడిస్తూ ప్రదర్శనలు రూపొందించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనల్లోనూ ప్రతిభను చాటి జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సూచించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే విధంగా సైన్స్ ఫేర్ లను విరివిరిగా నిర్వహించాలని, ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో కేవలం పాఠ్యాంశాలను నేర్చుకుంటే సరిపోదని, సామాజిక పరిస్థితులపై అవగాహన కలిగి ఉంటూ సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం ఉన్న వారికే ఉత్తమ అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ దిశగా విద్యార్థుల్లో ప్రేరణను కలిగిస్తూ, భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని, వారి సేవలు సమాజానికి, దేశానికి ఉపయోగపడేలా చూడాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం సాంకేతిక విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నెలకొల్పుతోందని అన్నారు. కాగా, గత సంవత్సరం పదవ తరగతిలో మంచి ఫలితాలు వచ్చాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తితో మరింత మెరుగైన ఉత్తీర్ణత నమోదయ్యేలా కృషి చేయాలని అన్నారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం, సృజనాత్మకత పెంపొందించడం ఎంతో అవసరమని అన్నారు. అయితే ప్రైవేట్ పాఠశాలల నుండి సైన్స్ ఫేర్, ఇన్ స్పైర్ కార్యక్రమాలలో విద్యార్థుల భాగస్వామ్యం గణనీయంగా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనల నిర్వహణతో పాటు, ఈ ప్రదర్శనలలో పాల్గొనే విద్యార్థులకు కూడా జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి ఇన్ స్పైర్ కు ఎంపికైన 119 మంది విద్యార్థులకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహక రూపంలో రూ. పది వేలు చొప్పున నిధులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చడంతో పాటు, ఇంటర్నెట్ వంటి అన్ని సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామని అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. భగవద్గీత గ్రంథాన్ని మూడు నెలల వ్యవధిలో ఉర్దూలో అనువదించిన బోధన్ పట్టణానికి చెందిన ముస్లిం యువతి ఫాతిమాను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీఈఓ అశోక్, సైన్స్ ఫేర్ అధికారి గంగా కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో మహిళా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం !.

**-ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతిలో భాగంగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని శివ గార్డెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్రంలోని మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మహిళా సోదరీమణులకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ మండల మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్.బాస్కర చారి, ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, మాజీ జడ్పీటీసీ దేవదాస్ గౌడ్, మాజీ మండల కో-ఆప్షన్ గౌస్ పాషా, మాజీ ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, సెర్ఫ్ పీడీ లీల కుమారి, వివిధ శాఖల అధికారులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ బిఆర్ఎస్ రెండు పార్టీలు తెలంగాణకు తీవ్ర ద్రోహం చేశాయి

**- తెలంగాణ రాష్ట్ర రాష్ట్రీయ లోక దళ్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కాంగ్రెస్ బి ఆర్ ఎస్ రెండు పార్టీలు తెలంగాణకు తీవ్రమైన ద్రోహం చేశాయని తెలంగాణ రాష్ట్ర రాష్ట్రీయ లోక్ దళ్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. విద్య వైద్యం ఉపాధి వంటి కీలక వ్యవస్థలు రెండు పార్టీల వల్ల పూర్తిగా దెబ్బతిన్నాయని, ఇప్పటికీ కనీసం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలి, 28 లక్షల వృత్తి నైపుణ్య శిక్షణలు పూర్తి చేయాలి, ఇందుకు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల ఐక్యతతోనే బహుజనులకు రాజకీయ అధికారం వస్తుందని, రాష్ట్రీయ లోక్ దళ్ యువతను రాజకీయాల్లోకి రాబోయేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ వర్గాలకు అధిక శాతం సీట్లు కేటాయించి, అవినీతి రహిత సమాజ నిర్మాణానికి తమ పార్టీ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు చెందవలసిన లాభాలను ప్రభుత్వం దారి మళ్ళించడాన్ని తీవ్రమైన అన్యాయంగా అభివర్ణిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అప్పు కూడా పొందలేని దశకు చేరడం రేవంత్ రెడ్డి అసమర్థ పరిపాలన కారణమే అని విమర్శించారు. బీసీలకు 42 శాతం చట్టబద్ధ రిజర్వేషన్ అమలు చేసిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలన్నది ఆర్ ఎల్ డి డిమాండ్ అని తెలిపారు. ఎన్నికల సమయంలో రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ విస్మరించిందని ప్రస్తుతం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బుస్సాపూర్ శంకర్, బిజెపి నాయకులు గౌరప్ప, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి మడకం ప్రసాద్ దొర, రిషబ్, నరసింహారావు, బుల్లెట్ వెంకన్న, కళాబృందం రాష్ట్ర టీఆర్ఎల్ డి నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మర్పల్లిలో ఇందిర మహిళా శక్తి చీరలు పంపిణీ





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కమ్మర్పల్లి మండల ఇనాయత్ నగర్ లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మహిళలకు చీరలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇందిరా మహిళా శక్తి పేరుతో నాణ్యమైన చీరలను అందిస్తుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పంచిన చీరల నాణ్యతతో పోలిస్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న చీరలు నాణ్యతతో కూడినవని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చీరలు పంపిణీ చేస్తుందని చెప్పినప్పటి నుండి ప్రశాంత్ రెడ్డి ఎలక్షన్లు వస్తున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం చీరలు పంచుతుందని మాట్లాడుతున్నాడని, కానీ చీరలు పంచుదామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా గాంధీ జయంతి నుండి ప్రారంభించిందని, ఎన్నికల షెడ్యూల్ మూలంగా కొంచెం ఆలస్యమైందని, ఇంకా స్థానిక సంస్థల ఎన్నికలు అనౌన్స్ కాలేదని ఆయన అన్నారు. గతంలో మంత్రిగా పనిచేసిన ప్రశాంత్ రెడ్డి చీరల నాణ్యత విషయంలో మాట్లాడాలి గాని అనవసరపు మాటలు మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేయొద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన హామీలు అన్ని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూనే ఉందని, సన్న వడ్లకు బోనాసిస్తున్నామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందిస్తున్నామని, 500 రూపాయలకు వంటగ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, ఇల్లు లేని పేదలకు ఇల్లు నిర్మించుకోవడానికి ఇందిరమ్మ ఇండ్లు పథకం పేరుతో ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నామని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. ఎన్నికల్లో ప్రతిపక్ష నాయకులు మీ దగ్గరికి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం 2500 పింఛను మహిళలకు ఇస్తుందని చెప్పి ఇవ్వడం లేదని మీతో చెప్తారని కానీ పెన్షన్ అనేది రేషన్ కార్డుతో లింకు చేయడం జరిగిందని, గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాలలో ఏ ఒక్కరికి కూడా నూతన రేషన్ కార్డులు మంజూరు చేయలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతోమందికి రేషన్ కార్డులు మంజూరు చేసిందని డిసెంబర్ తర్వాత రేషన్ కార్డు పంపిణీ పూర్తి చేసిన తర్వాత పెన్షన్ అందరికీ అందించడం జరుగుతుంది అని, ప్రతి విషయాన్ని రాజకీయం చేసి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేయొద్దని ప్రతిపక్షాలకు సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రెండు సంవత్సరాలుగా ప్రతి ఇంటికి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తుందని అది కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని దాన్ని మాత్రం ప్రతిపక్షాలు మాట్లాడడం లేదు అని ,కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెళుతుందని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ప్రశాంత్ రెడ్డి ఇకనైనా అబద్ధపు మాటలు మాట్లాడటం మానుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులలో భాగస్వామ్యం కావాలని ఏవైనా సలహాలు ఉంటే చేయాలని మోహన్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్మరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుంకెట రవి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తిప్పిరెడ్డి శ్రీను రాములు నాయక్ సుతారి రమేష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో మోసం

**-ఇద్దరు నిందితుల అరెస్ట్**

**-పోలీస్ కమిషనర్ సాయిచైతన్య**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఎల్ జీ (లక్కీ జనరల్స్) ఇండియా జాబ్ మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో మోసం చేసిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. సోమవారం నగరంలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ మాట్లాడుతూ ఎల్ జీపీ కంపెనీలో 150 మంది పెట్టుబడి పెట్టారని వాటి విలువ దాదాపు 75 లక్షలు ఉంటుందని, మోసపూరిత యాప్ నందు ప్రజలు ఆకర్షితులు కాకూడదని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన పిట్ల మధు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని తెలిపారు. సుమారు మూడు నెలల క్రితం నిజామాబాద్ వివి నగర్ కాలనీ ముబారక్ నగర్ కు చెందిన మేకల జగదీష్, పెద్ద బోయిన భూమయ్య అలియాస్ ప్రేమ్ సాటాపూర్ కు చెందిన వ్యక్తి ద్వారా ఎల్ జీ ఇండియాకు కు సంబందించిన యాప్ లో రూ.25,500 జమ చేయగా ఎల్లీ ఇండియా సంబంధించిన వీడియోలు రోజుకి 16 చొప్పున చూస్తే ప్రతి వీడియోకు రూ.55 రూపాయలు వస్తాయని అలా రోజు దాదాపు 880 సంపాదించవచ్చు అని నమ్మించారు. కంపెనీకి డబ్బులు పెడితే కంపెనీ యాడ్స్ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు పొందవచ్చని అలాగే కంపెనీ నందు తాను లీడర్ గా మారి ఇతరులను జాయిన్ చేస్తే దానికి గాను ఆదనంగా 8 మందికి 4000 చొప్పున 15 మందికి 8000 చొప్పున డబ్బులు వస్తాయని నమ్మించారు. అట్టి ఫిర్యాదుదారుడు ఎల్ జీ ఇండియా యాప్ లో డబ్బులు పెట్టాడు. ఏజెంట్ల మాయమాటలు నమ్మి అతను గాకుండా అతని రక్త సంబందులకు, తెలిసిన వ్యక్తులకు ఎల్జీ కంపెనీ నందు పెట్టుబడి పెట్టించాడు.



మొదట్లో ఇట్టి ఆప్ నందు డబ్బులు వస్తున్నట్లు ఎల్ జీ వాలెట్లో జమ ఐతున్నట్లు కనిపించేవి. దానిని నమ్మి ప్రేమ్, మేకల జగదీష్ దాదాపు 150 మంది వ్యక్తులను నమ్మించి ఎల్లీ కంపెనీ నందు డబ్బులు పెట్టించారు. వాలెట్లో ఉన్న డబ్బులు తమ సొంత ఖాతాలకు మార్చుకొని డబ్బులు వస్తాయని అనుకొనగా అట్టి అకౌంట్లు యందు జమ అయినటువంటి ఏక్ అమౌంట్ విత్ డ్రా చేయడానికి ప్రయత్నించగా అవి విత్ డ్రా కాలేదు. అట్టి బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేయబడినవి అని తెలుసుకొని తను మోసపోవడమే కాకుండా ఇతరులు కూడా మోసపోయారని తెలుసుకొని ఎల్జి కంపెనీ ఏజంట్లని



అడగగా ఇట్టి కంపెనీ ఆపరేట్ ముంబైలో జరుగుతుందని కంపెనీ చీఫ్ రాజు అని చెప్పారు. మీ డబ్బులు మీకు వస్తాయని కొంతకాలం నమ్మించారు తర్వాత అతను మోసపోయానని తెలిసుకొని రెంజల్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ విధంగా నిందితులు దాదాపు గా 150 మంది సాటాపూర్ గ్రామస్తులను మోసం చేసినట్టు తెలిసింది. ఎల్జీ కంపెనీ నందు పెట్టుబడి పెట్టినటువంటి డబ్బు విలువ సుమారు 75 లక్షల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నాం. కంపెనీకి చెందిన యాప్ పనిచేయడం లేదు. ఎవరు కూడా ఇలాంటి మోసపురితమైనటువంటి మల్టీ లెవెల్ మార్కెటింగ్ చైన్ సిస్టం యందు తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో లాభాలు పొందాలని ఉద్దేశంతో పెట్టుబడులు పెట్టకూడదని, పెట్టి మోసపోకూడదని ఇలాంటి మోసపూరిత మాటలకు ఆకర్షితులు కావద్దని, ఎవరైనా ఇట్టి కంపెనీ పేరులతో పెట్టుబడి పెట్టాలని చెబితే లోకల్ పోలీస్ స్టేషన్ నందు సమాచారం ఇవ్వాలని కోరారు

# బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం..

**-నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి..**

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:





పెద్ద శంకరంపేట్.. భారతీయ జనతా పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యం అవుతుందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్. పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు బిజెపి పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందన్నారు.. ఇటీవల బీహార్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఎన్డీఏ కూటమికి ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని పేర్కొన్నారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిజెపి పార్టీ అభ్యర్థులు గెలుపొందేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలి అన్నారు.. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్.. పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. మండల ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.. బీజేవైఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ.. నాయకులు చందుపట్ల అనిల్.. రహీం ధ్రువ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# పోలీస్ ప్రజావాణికి 32 ఫిర్యాదులు





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : పోలీస్ ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిష్కరించాలని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య అధికారులను ఆదేశించారు. నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి 32అర్జీలను స్వీకరించారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని తెలిపారు. వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామన్నారు.

# మాకు ఆయుధాలకు లైసెన్సులు ఇవ్వండి.

**- బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు.**

**-షాద్ నగర్ నియోజకవర్గం ఎల్లంపల్లి గ్రామాన్ని సందర్శించిన ఆర్ఎస్ ప్రవీణ్.**

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్జెంటుగా రాజీనామా చేయాలి.- దిశా ఎన్ కౌంటర్ తరహాలో నిందితులకు శిక్ష పడాలి.**

**- షాద్ నగర్ ప్రొబిషనరీ ఎస్ఐ శ్రీకాంత్, ఏఎస్సై శ్రీరాములను వెంటనే ఉద్యోగం నుండి తప్పించాలి**

**- హత్యకు గురైన దళితుడు రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించేందుకు ఎందుకు రాలేదు..?**

**- ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు ఎక్కడ?- ఫాస్ట్ ట్రాక్ కోర్టు వెంటనే ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలి.**

**- ప్రభుత్వం చెక్ ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదు.- ఎర్ర రాజశేఖర్ కుటుంబానికి పూర్తిస్థాయి న్యాయం జరగాల్సిందే.**

అక్షర విజేత షాద్నగర్.

ఆపదలో ఉన్న వారిని పోలీసులు రక్షించకపోతే ఈ ప్రభుత్వం వారికి రక్షణ కల్పించకపోతే.. ఎక్కడ ఏ సంఘటన జరిగినా బహుజన వర్గాలే చితికి పోతున్నారని వారి రక్షణకు గ్రేహౌండ్స్, ఆక్టోపస్ తరహాలో ఒక కమాండో ఫోర్స్ నిర్మించి అవసరమైతే అది మీ చేతుల్లోనే పెట్టుకుని పేదల చేతికి వారి రక్షణ నిమిత్తం ఆయుధాలు ఇవ్వండి వాటికి లైసెన్సులు కూడా ఇవ్వండి అప్పుడు వాళ్ళ ప్రాణాలు వాళ్లే కాపాడుకుంటారు.. అంటూ భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఎల్లంపల్లి గ్రామంలో దళితుడు ఎర్ర రాజశేఖర్ పరువు హత్యకు గురైన సందర్భంగా అతని కుటుంబాన్ని పరామర్శించడానికి స్థానిక నాయకులతో కలిసి ఆయన గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎర్ర రాజశేఖర్ సతీమణి ఎర్రవాణి, తండ్రి ఎర్ర మల్లేష్ తదితరు కుటుంబ సభ్యులను స్థానిక నాయకుడు మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్ తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడిన అనంతరం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వంపై సంచలన విమర్శలు చేశారు. బహుజన ప్రజలను రక్షించడం చేతకాకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని హెూం మంత్రిత్వ శాఖను తన చేతుల్లో పెట్టుకొని పేదలను ఆపదలు కాపాడకపోతే ఆ పదవి ఎందుకని వెంటనే రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఎర్ర రాజశేఖర్ పరువు హత్యకు గురైన నేపథ్యం వెనుక పోలీసుల నిర్లక్ష్యం నిండుగా కనిపిస్తుందని ఆయన ఆరోపించారు. న్యాయం చేయమని పోలీస్ స్టేషన్ కు వెళ్తే ప్రొఫెషనరీ ఎస్ఐ శ్రీకాంత్, ఏఎస్ఐ శ్రీరాములు మృతుని పట్ల అతని కుటుంబ సభ్యుల పట్ల పరకశంగా వ్యవహరించారని వారి చావుకు వీరు కూడా బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని వెంటనే వీరిని సర్వీస్ నుండి తొలగించాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. పరువు హత్య సంఘటనకు బాధ్యత వహించి ఇక్కడ పర్యవేక్షణ నిర్వహిస్తున్న అధికారులపై కూడా శాఖ పరమైన చర్యలు చేపట్టాలని ఆర్ఎస్ ప్రవీణ్ డిమాండ్ చేశారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కెసిఆర్ మరియమ్మ కేసులో పోలీసులపై కఠిన చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. పరువు హత్య జరిగి మనిషి ప్రాణం అత్యంత దారుణంగా అవమానియా రీతిలో సంఘటన జరిగితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారని ముఖ్యంగా సంబంధిత శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహ మంత్రులు బాధిత కుటుంబాన్ని ఎందుకు పరామర్శించడం లేదని ప్రశ్నించారు. మృతుడి తండ్రి మల్లేష్కు నూట మూడు డిగ్రీల జ్వరం ఉన్నా కూడా ఎవరు ఎందుకు పలకరించడం లేదని ఆర్ఎస్ ప్రవీణ్ ప్రశ్నించారు. డెక్కన్ సిమెంట్ వ్యవహారంలో కన్నులు పెట్టి బెదిరించిన ముఖ్యమంత్రి అనుచరుడు రోహన్ రెడ్డి లాంటి వారిని వెంటనే కాపాడి మంత్రి కొండ సురేఖ ఇంటికి పోలీసులు పంపించిన ముఖ్యమంత్రి ఇలాంటి బహుజన వర్గాల వారు రక్షణ కోరితే ఎందుకు ముఖ్యమంత్రి స్పందించడం లేదని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన అంటున్న ముఖ్యమంత్రికి ప్రజలను పాలించే నైతిక హక్కు



లేదని ఈ సంఘటనకు బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉన్నత వర్గాలకు ఆయుధాలు ఎలా లైసెన్సీ ఇచ్చి ఇస్తారో అలాగే బహుజనుల చేతికి ఆయుధాలు ఇచ్చి వాటికి లైసెన్స్ కల్పించి వారి రక్షణ వారు చేసుకునే విధంగా కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సవాల్ విసిరారు. ప్రభుత్వం సంఘటన జరిగినప్పుడు ఇచ్చి ఏదో చేతులు దులుపుకుంటే సరిపోదని, దిశా తరహాలో జరిగిన ఎన్కౌంటర్ మాదిరిగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులకు కఠిన శిక్ష పడేవిధంగా చూడాలని, నిర్భయ కేసులో ఇలాంటి చర్యలు తీసుకున్నారు అలా చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.



# చొప్పదండి నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా చేసి చూపిస్తా

**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

అక్షర విజేత, చొప్పదండి



చొప్పదండి మండలం రుక్మాపూర్ లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి అశ్విని తానాజీ వాకడే తో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేసారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసి వెదురుగట్ట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు. ఇట్టి కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మైనర్లు వాహనాలు నడపరాదు.

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అలాగే సీనియర్ సివిల్ జడ్జ్.**

అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి



మైనర్లు వాహనాలు నడపరాదు అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజని అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా గోపాలపేట మండలం బుద్ధారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ మోటార్ వాహనాల చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు బాల బాలికలు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలియజేశారు. మరియు బాల్య వివాహాల నిషేధ చట్టం ప్రకారం మైనర్ల వివాహాలకు సహకరించిన ప్రతి ఒక్కరు కూడా చట్టప్రకారంగా శిక్ష అర్హులు అవుతారని తెలియజేశారు. అదేవిధంగా ఫోక్సో చట్టం గురించి వివరిస్తూ ఫోక్సో జెండర్ న్యూట్రల్ యాక్ట్ కాబట్టి మైనర్ బాల బాలికలపై లైంగిక వేధింపులు చేసిన వ్యక్తులు ఫోక్సో చట్ట ప్రకారం శిక్షఅర్హులు అవుతారని తెలియజేశారు. మరియు విద్యార్థులు వినోదం, సందేశాత్మకమైన, నీతి కథలు వంటి పుస్తకాలను చదవడం వలన సమయస్ఫూర్తి పెరుగుతుందని తెలియజేశారు. మరియు ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ రఘు, శ్రీదేవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంద్ర మహిళ శక్తి ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు, మహిళ సంఘాలకు చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే,కలెక్టర్

**-మహిళల అభివృద్ధి కాంగ్రెస్ అభివృద్ధి ఎమ్మెల్యే మెగా రెడ్డి -అన్ని రంగాలలో మహిళలు రాణించాలి కలెక్టర్ ఆదర్శ సురభి**

**-ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరలు వారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని మేఘా రెడ్డి అన్నారు.**









అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి

వనపర్తి జిల్లా గోపాలపేట, రేవల్లి మండలాలకు సంబంధించి గోపాలపేట మండల కేంద్రంలోని సోమవారం పద్మావతి ఫంక్షన్ హాల్ లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులకు ఎమ్మెల్యే, కలెక్టర్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ 9న మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ఫైల్ మీద చేయడంజరిగిందన్నారు. ఇప్పుడు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు సారె పంపిణీ కార్యక్రమంనిర్వహిస్తోందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరలు వారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని చెప్పారు. సిరిసిల్ల నేత కార్మికుల ద్వారా నేసిన చీరలను మహిళలకు పంపిణీ చేస్తుందని చెప్పారు. 18 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి మహిళా సంఘం సభ్యులకు ఉచితంగా ఒక చీర ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళకు ఇస్తున్న చీరలు చాలా నాణ్యమైనవని, రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు సొంత ఇల్లు ఉండాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని గుర్తు చేశారు. వనపర్తి నియోజకవర్గానికి తొలి విడత లో 3500 ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అదేవిధంగా గత పదివేలలో ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులను అందజేసింది అని చెప్పారు. అంతేకాకుండా రేషన్ కార్డుదారులందరికి సన్న బియ్యం అందిస్తుందని గుర్తు చేశారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులను చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి లు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాల పనులు ఇవ్వడం జరిగింది. పెట్రోల్ పంపులు, వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులకు యజమానులు, మహిళా శక్తి క్యాంటీన్ లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు , సన్న బియ్యం, వంటి అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా త్వరలోనే జిల్లా కేంద్రంలో నిర్మించ తలపెట్టిన మహిళా సమాఖ్య భవనం త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు. 2014 కన్నా ముందు 67,000 మిగులు బడ్జెట్ తో రాష్ట్రాన్ని కేసీఆర్ కి చెప్తే 8 లక్షల కోట్ల అప్పు చేసి ప్రజలను ఇబ్బంది పెట్టారని, కెసిఆర్ పార్టీ దయ్యాల పార్టీ అని కెసిఆర్ కూతురు కవిత తెలియజేశారని అయినా తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి లో భాగంగా మహిళలకు నాణ్యమైన చీరలను అందజేస్తుందని చెప్పారు. ఈ చీరలను ప్రతి జిల్లా నుంచి మహిళా సమాఖ్య అధ్యక్షులు హైదరాబాదుకు వెళ్లి ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. ఈ చీరలను రూపొందించడం కోసం 10,000 మంది నేతన్నలు శ్రమించారని కలెక్టర్ గుర్తు చేశారు. జిల్లాలో మహిళా సంఘం సభ్యులు ప్రతి ఒక్కరికి చీర ఇవ్వడం జరుగుతుందని, సంఘంలో లేని మహిళలను సైతం సంఘంలో చేర్చుకొని చీర ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా త్వరలోనే జిల్లా కేంద్రంలో నిర్మించ తలపెట్టిన మహిళా సమాఖ్య భవనం త్వరలో పూర్తి కానున్నట్లు తెలిపారు. అదేవిధంగా నారాయణపేట జిల్లాలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసిన విధంగానే పెబ్బేరులో సైతం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ఉమాదేవి, అదనపు డి ఆర్ డి ఓ సుజాత, డిప్యూటీ కలెక్టర్ రంజిత్ రెడ్డి, మండల ఉమ్మడి మండల నాయకులు సత్య శిలా రెడ్డి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, మండలాధికారులు గోపాల్పేట తాహసిల్దార్ తిలక్ కుమార్ రెడ్డి, ఏదుల తాహసిల్దార్ మల్లికార్జున్, గోపాల్పేట ఎంపీడీవో అయోష అర్జుమ్, రేవెల్లి ఎంపీడీవో, సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్, కాంగ్రెస్ నాయకులు శివన్న ,కొంకి వెంకటేష్, కొంకి రమేష్, గుత్త సురేందర్ రెడ్డి,కేతేపల్లి వెంకటయ్య, దిరుమల యాదవ్, చంద్రయ్య యాదవ్, అడ్వకేట్ ఆంజనేయులు,యాదవ సంఘం అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, ప్రధాన కార్యదర్శి బొక్కలయ్య యాదవ్, ధన్వాద నాగరాజు యాదవ్,లోకా రెడ్డి, కర్ణాకర్, అబ్దుల్లా, చరణ్, వంశీకృష్ణ,వివిధ గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రతినిధులు మూడు మండలాల ఏపీవోలు, ఏపీఎంలు, వివిధ మండలాల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వెంకటమ్మ, సంఘం అధ్యక్షులు బిఎల్వోలు, మహిళా సంఘం సభ్యురాలు వివిధ మండలాల మహిళా సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతర గీతం 150 సం. సందర్బంగా సంవత్సరం పొడవున గీతాలాపన.....





అక్షర విజేత దేవరకొండ రూరల్

ప్రభుత్వం పెన్షనర్స్ సేవాసదనం నందు సోమవారం జరిగిన నెల వారి కార్యవర్గ సమావేశం నందు జాతీయ పాతాక ప్రదర్శన చేసి వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి అయినా సందర్బంగా నవంబర్. 7.2025 నుండి 2026 వరకు సంవత్సరం కాలం వందేమాతర గీతం పండుగ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన సందర్బంగా సోమవారం కార్యవర్గ సమావేశంలో సామూహిక గీతాలాపన చేయడం జరిగినది. ఈ సందర్బంగా అధ్యక్ష, కార్యదర్శులు తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి మాట్లాడుతూ వందేమాతర గీతం స్వతంత్ర సంగ్రామములో భారతీయులకు ఎంతో స్పూతిని ఇచ్చిది, ప్రజలలో నాదేశం, నా ప్రజలు, నాప్రాంతం మేము పరిపాలించుకోవాలి, దానికోశం ప్రాణాలైన ఇద్దాం అనే స్పూతిని కలిగించినది అన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో మొదటి అంతస్తు భవన నిర్మాణం గురించి, సబ్ కమిటీల ఏర్పాటు, అనంతరం ఈ మాసం కోశాధికారి పంగునూరు లింగయ్య ఆర్థిక నివేదిక సమర్పించగా ఏమోదించడం జరిగినది. ప్రభుత్వం 5 కరువు బత్యాలు, హెల్త్ కార్డులు,పి. ఆర్. సి త్వరగా మంజూరు చేయాలని, 2024 నుండి ఉద్యోగ విరమణ పొందిన వారికి రావాలసిన సొమ్ములు అందజేసి ఆదుకోవాలని ప్రభుత్వాని కోరినారు. అనంతరం సంయుక్త కార్యదర్శి తన కుటుంబ సభ్యుల పుట్టినరోజు రోజులు సందర్బంగా పసందైనా భోజనం అందజేసినారు. ఈ సమావేశంలో సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, పడమటి శాంతకుమారి, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, కోర్యనిర్వాహాక కార్యదర్శి మహ్మద్ యూసుఫ్ షరీఫ్,జిల్లా కార్యదర్శి నారాయణ రెడ్డి,ఆడిటర్స్, కార్యవర్గ సభ్యులు జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

మత్తు పానీయాలను అరికట్టి, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపాలి అని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. హయత్ నగర్ లో పెద్ద అంబర్ పేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హయత్ నగర్ కుంట్లూర్ రోడ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన పెద్ద అంబర్ పేట్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను సోమవారం ఉదయం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అధికారులతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ దశరథ, సూపరెండెంట్ ఉజ్వలారెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ భాస్కర చారితో పాటు పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం!

**- నవంబర్ 26 నుండి జనవరి 26 వరకు రాజ్యాంగ పరిరక్షణ యాత్ర**

**- అంబేడ్కర్ అభయహస్తం పథకాన్ని ప్రారంభించాలి. - ఎస్సిలకు రిజర్వేషన్లను పెంచాలి.**

**-దాసరి ఏగొండ స్వామి డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి.**

**బ్యాగరి వేణు డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి.**



అక్షర విజేత గజ్వేల్ :

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థకి ప్రాణం పోసిన రాజ్యాంగ ముసాయిదా చేపట్టిన చారిత్రాత్మక దినం నవంబర్ 26, జాతీయ రాజ్యాంగ దినోత్సవం. అలాగే జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత అంబెడ్కర్ ని స్మరించుకొవాలని డిబిఎఫ్ (దళిత బహుజన ఫ్రంట్)అధ్వర్యంలో అర్ అండ్ అర్ కాలనీలో సొమవారం నాడు డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు,మండల అధ్యక్షులు ఉషగారి చంద్రంతో కలిసి సింగారం అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారత రాజ్యాంగ ఫలాలు అందరికి అందేవిదంగా ప్రభుత్వాలు కృషిచేయాలనని నవంబర్ 26 నుండి జనవరి 26 వరకు జరిగే రాజ్యాంగ పరిరక్షణ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి,బ్యాగరి వేణు లు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న రోజును గుర్తు చేసుకుంటూ రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రజలందరు జరుపుకొవాలని,ప్రతి పాఠశాలలో రాజ్యాంగ పిఠికను ప్రతిజ్ఞ సమయంలో చదివించాలని సూచించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగం, ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి అనడంలో సందేహం లేదన్నారు. భారతదేశంలో ఎన్నో మతాలు, కులాలు, జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది మన రాజ్యాంగం గొప్పతనమన్నారు. అంతటి మహత్తరమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన డాక్టర్ అంబేద్కర్ గొప్పమహనుబావుడన్నారు.

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆ మహనీయుడికి నా ఘన నివాళి అర్పించాలన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ సమానత్వంతో కూడిన అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా ముందుకుపొవాలన్నారు.

## రమావత్ కోమటి మృతి చాల బాధాకరం నాయనమ్మ పాడే మోసిన బిఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్....

అక్షర విజేత దేవరకొండ రూరల్



దేవరకొండ మండలం రత్య తండాకు చెందిన రమావత్ కోమటి మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం రత్య తండాలో కోమటి మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కోమటి అంతక్రియలలో పాల్గొని పాడే మోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కోమటి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన దేవుని ప్రార్థించారు.



# పర్యావరణ కాలుష్యంతో పాటు మట్టి కూడా నష్టం వాటిల్లుతుందినీ వ్యవసాయ అధికారి నాగం క్రిష్ణ సూచిస్తున్నారు

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
ఖరీఫ్ లేదా రబిలో వరి పంటను పెద్ద శంకరంపేట్ లో 12500 ఎకరాలు పండిస్తున్నారు రైతులు సాగు చేసిన తరువాత, వరి కొయ్యలను తగలబెడుతూ ఉంటారు. అయితే ఇలా చెయ్యడం వలన పర్యావరణానికి మరియు మట్టికి తీరని నష్టం వాటిల్లుతుంది. వరి సాగు చేసే ఎక్కువశాతం రైతులు ఈ పద్దతిని పాటించడం ద్వారా వాయుకాలుష్యం పెరగడానికి ఒక ప్రధాన కారణంగా మారుతుంది. మునుపటి రోజుల్లో వరి గడ్డిని కొడవళ్లు సహాయంతో కోతలు కోసేవారు, గడ్డి అడుగుభాగం వరకు కోసి పశువులకు మేతగా వాడేవారు. అయితే ఇప్పుడు వరి కోత కోసే యంత్రాలు అందుబాటులోకి రావడం మరియు పాడి పశువుల సంఖ్య తగ్గిపోవడం వలన గడ్డి వినియోగం కూడా చాలా వరుకు తగ్గిపోయింది. వరి కోత కోసే యంత్రాలు సగం ఎత్తువరకు మాత్రమే గడ్డిని కొస్తాయి. పొలంలో మిగిలిన గడ్డి దున్నే సమయంలో అడ్డుగా ఉంటుందని తగలబెట్టడం జరుగుతుంది. ఇలా చెయ్యడం ద్వారా పర్యావరణ కాలుష్యంతో పాటు, మట్టికి కూడా నష్టం వాటిల్లుతుందని వ్యవసాయ అధికారి నాగం క్రిష్ణ సూచిస్తున్నారు తరువాతి పంటకు ప్రమాదం పొలంలో మిగిలిన వరి గడ్డిని మరియు కొయ్యలను తగలబెట్టడం ద్వారా, ముందుగా మట్టిలోని తేమ మొత్తం ఆవిరైపోతుంది. అంతేకాకుండా పంటకు మేలు చేసే ఎన్నో జీవరాసులు కూడా నశిస్తాయి. కొయ్యలను కాల్చడం వలన మట్టి గట్టిపడుతుంది



దీనివలన మట్టిని దున్నడం కష్టమవుతుంది. పంట అవశేషాలను కాల్చినప్పుడు ఉత్పన్నమయ్యే పొగ మరియు బూడిద వాతావరణ కాలుష్యం పెరుగుతుంది. పైగా ఈ పద్దతిని ఎక్కువకాలం అనుసరిస్తే భూమిలోని కొన్ని పోషకాలు నశించే అవకాశం కూడా లేకపోలేదు, దీనివలన తరువాతి కాలంలో వేసిన పంట దిగుబడి కూడా తగ్గిపోతుంది. వరి కొయ్యల వల్ల కలిగే ప్రయోజనం వరి కొయ్యల ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. ముందుగా వీటి వేర్లు భూమిని పట్టి ఉంచి నీటిని, మరియు ఇతర పోషకాలను పోనివ్వకుండా చేస్తాయి. వేర్లు మట్టిని పట్టి ఉంచడం చేత మట్టి వృథా తగ్గుతుంది. వీటిని



భూమిలో కలియదున్నడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. పంట కోత కోసిన తరువాత, ఈ కొయ్యలను మరియు వరి గడ్డిని భూమిలో దున్నకోవాలి, ఇలా చెయ్యడం ద్వారా మొక్కల అవశేషాలు భూమిలో కలిసి మట్టికి అదనపు పోషకాలు అందేలా చేస్తాయి.
కొయ్యలు కలియదున్నిన వెంటనే పొటాషియం ఎరువులను కలపాలి ఇలా చెయ్యడం ద్వారా సేంద్రియ ఎరువుగా మారుతుంది. వ్యవసాయ నిపుణులు కూడా వరి కొయ్యలను కాల్చకుండా దున్నుకోవడం మంచిదని రైతులకు సూచిస్తున్నారు. కలియదున్నితే భూసారం పెరుగుతుంది, భూమిలోని సూక్ష్మజీవుల సంఖ్య కూడా పెరుగుతుంది, పర్యావరణానికి ఎటువంటి హాని ఉండదు.
వర్షపు నీరు కూడా త్వరగా భూమిలోకి ఇంకి భూమిలోని నీటి లభ్య శాతం పెరుగుతుంది కావున రైతులందరు వరి కొయ్యలను కాల్చకుండా ఉండడం మంచిది

# సర్కార్ ఆసుపత్రికి బండి సంజయ్ సహాయం

## -కుక్క కాటుకు కూడా మందు లేకపోతే ఎట్లా ?

## -సర్కార్ ఆసుపత్రులకు వచ్చే వాళ్లంతా పేద, మధ్య తరగతి ప్రజలే

## -సూది మందుతోపాటు కనీస సౌకర్యాల్లేక పోతే పేదల పరిస్థితి ఏంది?

## -అందుకే ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన పరికరాలను అందిస్తున్నా

## -కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

అక్షర విజేత: హుస్నాబాద్
ప్రభుత్వ ఆసుపత్రుల్లో కుక్క కాటుకు కూడా మందు అందుబాటులో లేని దుస్థితి నెలకొందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.సర్కార్ ఆసుపత్రులకు వచ్చే వాళ్లంతా పేద, మధ్య తరగతి ప్రజలే. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ట్రీట్ మెంట్ చేసుకోలేని వాళ్లే. సూది మందుతోపాటు కనీస సౌకర్యాల్లేక పోతే పేదల పరిస్థితి ఏంది? చావాల్సిందేనా?" అని ప్రశ్నించారు. ఇకపై ఇక్కడికి వచ్చే రోగులెవరూ ట్రీట్ మెంట్ కోసం బయటకు వెళ్లే దుస్థితి రానీయొద్దని, అందుకోసం తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన పరికరాలను, సాయాన్ని అందించేందుకు ముందుకొచ్చినట్లు తెలిపారు.ఇకపై ఒక్క పేషెంట్ కూడా ట్రీట్ మెంట్ కోసం బయటకు వెళ్లే పరిస్థితి రానీయొద్దు. ఈ ఆసుపత్రికి ఇంకా ఏమేం కావాలో చెప్పండి. అన్ని సౌకర్యాలను సమకూరుస్తా.ఈ ఆసుపత్రికి వచ్చే వాళ్లంతా పేదలు, మధ్య తరగతి వాళ్లే. ఆర్ధికంగా లేనివాళ్లే. అట్లాంటి వాళ్లను టెస్టుల్లేవనో, సూది మందు లేదనో ప్రైవేట్ ఆసుపత్రికి పంపి వారిపై భారం మోపొద్దు. పేదలకు సేవ చేయడం మహా భాగ్యం. మానవ సేవే మాధవ సేవ అని గుర్తుంచుకుని సేవలందించండి.అని కోరారు.సోమవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఎన్ ఎండీసీ సంస్థ సహకారంతో సీఎస్సార్ నిధులతో దాదాపు రూ.కోటి విలువైన అత్యాధునిక వైద్య పరికరాలను హుస్నాబాద్ ఆసుపత్రికి అందజేశారు. ఇందులో ఈసీజీ మిషన్లు, అల్ట్రాసౌండ్ మిషన్, ఈఎన్టీ సర్జికల్ మైక్రోస్కోప్, మల్టిపుల్ మానిటర్స్ మార్చురీ కేబినెట్ సహా మొత్తం 15 రకాల వైద్య పరికరాలను (మెడికల్ ఎక్విప్ మెంట్స్) ఉన్నాయి. ఆ సేవలను బండి సంజయ్ ప్రారంభించారు. ఆయా పరికరాల ద్వారా అందించే సేవలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బందితో కలిసి ఫోటోలు దిగారు అనంతరం రోగులను కలిసి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. డాక్టర్లతో సమావేశమై ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలకు సంబంధించి పేదలకు పూర్తిస్తాయిలో సేవలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. కానీ దురదృష్టవశాత్తు ఇయాళ ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. ఇక్కడికి వచ్చే రోగులకు సూదుల్లేవు, మందుల్లేవు, టెస్టులు చేయడానికి పరికరాల్లేవు. ఇయాళే వార్తలు చూసిన. కుక్క కాటుకు మందు కూడా లేదని వార్తలొస్తున్నాయి. అట్లయితే పేదల పరిస్థితి ఏంది? చనిపోవాల్సిందేనా?"అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వాళ్లంతా పేదలు, మధ్య తరగతి ప్రజలే. లక్షలు ఖర్చు పెట్టి వైద్యం చేయించుకోలేరనే సంగతిని గుర్తుంచుకోవాలి. వాళ్లకు సరైన వైద్యం అందించాల్సిన బాధ్యత ఇక్కడి డాక్టర్లు, సిబ్బందిపై ఉంది. కేంద్ర నిధులతోనే దాదాపు సర్కార్ ఆసుపత్రులన్నీ నడుస్తున్నాయి. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా పెద్ద ఎత్తున వస్తున్న నిధులు వస్తున్నాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం



ఆశించిన స్థాయిలో నిధులు ఇవ్వకపోవడంవల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులకు, సూది, కాటన్, ఇతర చిన్న చిన్న మెడికల్ పరికరాల కొనుగోలు చేయలేక ఇబ్బందులు వస్తున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకునే నా పార్లమెంట్ నియోజకవర్గంలోని




ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏ ఇబ్బందుల్లేకుండా ఎన్.యం.డి.సి సంస్థ సహకారంతో సీఎస్సార్ ఫండ్స్ తో ఈ మెడికల్ ఎక్విప్ మెంట్స్ ను కొనుగోలు చేసి ప్రభుత్వ ఆసుపత్రులకు అందించడం జరిగిందన్నారు.గతంలో దాదాపు 3 కోట్ల రూపాయలకుపైగా నిధులను ఖర్చు చేసి ఎక్స్ రే మిషన్, సీటీ స్కాన్, అంబులెన్సులను కరీంనగర్ జిల్లా ప్రధాన ఆసుపత్రికి అందజేసిన. ఈరోజు వేములవాడతోపాటు హుజూరాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట సహా ప్రభుత్వ ఆసుపత్రుల్లో దాదాపు 4 కోట్ల రూపాయలకుపైగా సీఎస్సార్ నిధులను తీసుకొచ్చి మెడికల్ ఎక్విప్ మెంట్స్ ను అందిస్తున్నా. వీటిని సద్వినియోగం చేసుకోవాలి. ఇకపై ఏ ఒక్క రోగి కూడా ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే... చికిత్స తీసుకోకుండా వెళ్లడానికి వీల్లేకుండా చర్యలు తీసుకోవాలి. మానవ సేవే మాధవ సేవ. ప్రజలు డాక్టర్లను మాత్రమే ప్రత్యక్ష దైవంగా భావిస్తాం. అంతటి గొప్ప వృతి నీ దైవంగా భావించి పేదలకు సేవలందించాలని కోరుతున్ననన్నారు



# మేము సైతం యువత కోసం

### యువతకు,విద్యార్థులకు మంచి భవిష్యత్తు కోసం ప్రత్యేక మోటివేషనల్ కార్యక్రమం






అక్షర విజేత మహేశ్వరం
యువత భవిష్యత్తును మెరుగుపరచాలన్న లక్ష్యంతో, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్స్,ఉన్నత పోలీస్ అధికారులతో కలిసి ఒక భారీ అవగాహన కార్యక్రమం తుమ్మలూరులో నిర్వహించడం జరిగింది.విద్యార్థులకి తల్లిదండ్రుల యొక్క గొప్పతనం తెలిసేలా ఆయా విషయాలపై మోటివేషనల్ స్పీకర్ సేవక్ కుమార్, అవగాహన కల్పించటం జరిగింది. అలాగే యువత క్రమశిక్షణగ మెలగాలని ప్రతి ఒక్కరు ఒక లక్ష్యం పెట్టుకొని చదవాలని రాభోయే రోజులలో మంచి ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్నారు,ఈ కార్యక్రమ నిర్వాహకులు కటికల.యాదగిరి మాట్లాడుతూ తుమ్మలూరు గ్రామంలోని విద్యార్థులు, యువతను మంచి మార్గంలో నడిపించి, సత్పవర్తనతో పెంపోందిస్తమని. గ్రామంలోని ప్రతి విద్యార్థికి, యువతకి విద్య, ఉద్యోగంలో ప్రోత్సాహం అందిస్తమన్నారు,సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రంగ్స్,మాదక ద్రావ్యాలకి ఆకర్షితులవుతు విలువైన జీవితాన్ని పాడు చేసుకోవద్దన్నారు. ఈ విషయాలపైన పోలీసులు కఠినంగా వ్యవహారించాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లితండ్రులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీళ్లు సక్రమంగా అందడం లేదు..

### - దేవరకొండ కోటేశ్వరావు

అక్షర విజేత ఎర్రుపాలెం:
ఎర్రుపాలెం మండల కేంద్రమైన స్థానిక ఎస్సీ కాలనీలో మిషన్ భగీరథ శుద్ధ జల నీరు సకాలంలో అందక ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారని సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ బిజెపి నాయకులు దేవరకొండ కోటేశ్వరావు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మిషన్ భగీరథ నీళ్లు ఒక్కొక్కసారి మురికి నీళ్లు వస్తున్నాయని, కలుషితమైన నీరు తాగితే అనారోగ్యం పాలవుతారని అలా జరగకుండా చర్యలు చేపట్టాలనిఏఈ వై ప్రియాంకకు సూచించారు. లీకేజీల వల్ల మురికి నీరు వస్తుందని, ట్యాంకులను శుభ్రం చేయకపోవడం వలన కూడా ఒక సమస్యకు ఒక కారణం మన్నారు. ట్యాంకులను శుభ్రపరిచి, లీకేజీలను సరిచేసి ప్రజలకు శుద్ధ జల నీరు అందించాలని ఫిర్యాదుల పేర్కొన్నారు. తక్షణమే ట్యాంకులను శుభ్రం చేసి నీటి విడుదలలో నిర్లక్ష్మహించకుండా మంచినీరు ప్రజలకు అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మా మాజీ మండల అధ్యక్షులు మొక్కపాటి శ్రీనివాసరావు బీజేపీ నాయకులు పాల్గొన్నారు



# సోలార్ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి..

### –బొగ్గుల గోవర్ధన్ రెడ్డి



అక్షర విజేత ఎర్రుపాలెం:
ఎర్రుపాలెం మండలం పరిధిలోని వెంకటాపురం గ్రామంలో సోలార్ ప్రాజెక్టు పనులను వేగవంతంగా చేయాలని స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాజుపాలెం మాజీ సొసైటీ అధ్యక్షులు బొగ్గులు గోవర్ధన్ రెడ్డి ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్ కు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ మంత్రి అయినా మల్లు భట్టి విక్రమార్క కృషితో మూడు కోట్ల వ్యయంతో వెంకటాపురం గ్రామంలో ఐకెపి మహిళా సంఘాలకు మంజూరైన సోలార్ ప్రాజెక్టు పనులను సోమవారం గోవర్ధన్ రెడ్డి పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. సోలార్ ప్రాజెక్టు కొరకు కృషి చేసిన భట్టివిక్రమార్కకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా త్వరత గకిన పనులను పూర్తి చేయాలని ప్రాజెక్టు మేనేజర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి, ఏపిఎం హరినారాయణ,సోలార్ ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్, మండల కాంగ్రెస్ నాయకులు రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, పెండింగ్ పనులు పూర్తి చేయడంలో విఫలం

## -బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి

అక్షర విజేత: చిగురుమామిడి

మాటలు కాదు చేతుల్లో పనితనాన్ని చూపించాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను చిగురుమామిడి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, మండలంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తిచేయడంలో ప్రభుత్వ అలసత్వాన్ని నిరసిస్తూ సోమవారం చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు,ఎంపీఓ కిరణ్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం మండలంలోని రేకొండ ఎగ్లాస్పూర్ రోడ్డుకు 2. కోట్ల 10 లక్షలు, ఉల్లంపల్లి సుందరగిరి రోడ్డు 2. కోట్ల 20 లక్షలు, రామంచ ముదిమాణిక్యం రోడ్ల నిర్మాణానికి విధులు మంజూరు చేసి శిలాఫలకాలు వేసి టెండర్ ప్రక్రియ చేశామన్నారు, ఎన్నికలు రావడంతో పనులు ఆగిపోయాయని అన్నారు. టెండర్లు వేరే వారికి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి 2 రెండు సంవత్సరాలు గడుస్తున్న ఎందుకు ఈ పనులు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద 2. కోట్ల 50 లక్షలు మంజూరు అయిన మౌలిక సదుపాయాలు,కుల సంఘాల భవనాలు ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలన్నారు. ఇందుర్తి కోహెడ కల్వర్టు నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో భారీ అవినీతి చేసుకుందనీ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మహిళా గ్రూపులో ఉండే వారికి మాత్రమే చీరల పంపిణీ చేస్తే ఎలా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వ హయాంలో

ప్రతి మహిళకు చీరలు పంపిణీ చేశామన్నారు. ఇందిరమ్మ చీరల ప్రతి మహిళకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాజకీయాలను పక్కనపెట్టి ఇచ్చిన హామీలు, పెండింగ్లో ఉన్న అన్ని పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య మాట్లాడుతూ రేకొండ గ్రామాల్లో రోకొండ ఎగ్లాస్పూర్ రోడ్డు నిర్మించక గ్రామస్తు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మంత్రి పొన్నం చోద్యం చేస్తున్నారని మండిపడ్డారు. రేకొండ గ్రామస్తులతో మంత్రి ఇంటిని



ముట్టడిస్తామని హెచ్చరించారు. పెండింగ్ పనులను పూర్తి చెయ్యాలని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగ రమణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి , రైతు సమన్వయ సమితి చైర్మెన్ పెనుకుల తిరుపతి, జక్కుల రవి,సన్నీల వెంకటేశం,మిట్టపల్లి మల్లేశం,కృష్ణమాచారి, సర్వర్ పాషా, బెజ్జంకి రాంబాబు,అనుమాండ్ల సత్యనారాయణ,శివ ప్రసాద్, షిరాజ్, పిల్లి వేణు, కొమ్ము కొమురయ్య, మక్బూల్ పాషా,సంపత్ రెడ్డి, నాగేల్లి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పక్షపాతి రేవంత్ రెడ్డి ప్రభుత్వం

అక్షర విజేత నర్సింహులపేట

మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ఏర్పాటుచేసిన ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విఫ్ డాక్టర్, రాంచంద్ర నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రత్యేకతెలంగాణ రాష్ట్రం వస్తే నీళ్లు నిధులు నియమాకాలు రాష్ట్రంలోని యువకులకు చెందుతాయని, రాష్ట్రంలోని యువత, మరియు యూనివర్సిటీలలో చదివేటువంటి యువత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 1200 మంది కి పైగా యువకులు ప్రాణ త్యాగాలు చేసుకుంటే అమ్మ మనసు తెలిసిన శ్రీమతి సోనియా గాంధీ, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును చేశారని, వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని, కల్వకుంట్ల కుటుంబం, ధనిక రాష్ట్రాన్ని, అప్పుల రాష్ట్రంగా మిగిల్చి, రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని, ధ్వజమెత్తారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ, రాష్ట్రఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టుతున్నామని, ఇందిరమ్మ ప్రజా పాలన వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడం వలన ఒక్కొక్క మహిళకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున అదావుతుందని, రాష్ట్రంలోని డ్వాక్రా గ్రూప్ మహిళలకు వడ్డీ లేని రుణాలు, నర్సింహులపేట మండలానికి 2 కోట్ల 40 లక్షలు మంజూరు చేయడం జరిగిందని, రాష్ట్రంలోని ప్రతి మహిళలు గ్రూపు సభ్యులుగా ఉండాలని, 15 సంవత్సరాల అమ్మాయి నుండి 65 సంవత్సరాల ప్రతి అమ్మ కూడా గ్రూపులలో ఉండాలని వెసలు బాటు కల్పించడం జరిగిందని, కుటుంబం బాగుపడాలంటే మహిళలకే బాధ్యత అప్పజెప్పితే కుటుంబం బాగుపడుతుందనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరుపైనే మంజూరు చేయడం జరిగిందని నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు అయితే ఒక్కొక్క గ్రామానికి 30 నుండి 50 ఇండ్లు ఇవ్వడం జరిగిందని ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిపై మరియు బిల్లుల చెల్లింపు పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, మహిళలకే ఐకెపి సెంటర్ నిర్వహణ, స్కూల్ యూనిఫార్మ్ కుట్టుట, రైస్ మిల్లులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్రాజెక్టులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణ మహిళలకు అప్పజెప్పడం, మహిళా గ్రూపులకు వచ్చే లాభాలను మహిళలకే పంచాలనే మంచి ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా పక్షపాతిగా మారి అనే ఒక మంచి కార్యక్రమాలు తీసుకొచ్చారు అని తెలిపారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరల



పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్ బాబు, డి.ఆర్. డి.ఓ మధుసూదన్ రాజు, వ్యవసాయ మండల శాఖ అధికారి జి. వినయ్ కుమార్, ఇందిరా క్రాంతి ఏ.పీ.వో, రాములు నాయక్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కడుదుల జ్యోతి, సీ.సీ.లు, సి.ఏలు వివిధ గ్రామాల మహిళ గ్రూపు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, బొబ్బ సోమిరెడ్డి, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మేన్ వేముల విజయపాల్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్, మహబూబ్ ఖాన్, సీనియర్ నాయకులు అల్వాల శ్రీనివాస్, చిర్ర సతీష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు దశ్రు నాయక్,గ్రామ శాఖ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ,నేలకుర్తి అశోక్ రెడ్డి, గౌని యాదగిరి,కాస యాకయ్య, వివిధ మహిళా గ్రూపుల సభ్యులు పాల్గొన్నారు.



# బిసిలను నిట్టనిలువుగా ముంచిన కాంగ్రెస్.

## -బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి.

## -రిజర్వేషన్లలో గందరగోళంతో మరింత అన్యాయం.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

గత శాసనసభ ఎన్నికలలో నమ్మిన పాపానికి బిసిలను కాంగ్రెస్ పార్టీ నిట్టనిలువుగా ముంచిందని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని, ఏటా 20 వేల కోట్ల రూపాయల నిధులు బిసి సబ్ ప్లాన్ కింద ఇస్తామని, ప్రభుత్వ కాంట్రాక్టులలో 25 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఒక్కటి కూడా అమలు చేయలేదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థల బిసి రిజర్వేషన్లు 33 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి, ఆర్డినెన్స్ జారీ చేస్తే కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళ్లి దానిని రద్దు చేయించిందని ఆయన గుర్తు చేశారు. ఆనాడు చెల్లని ఆర్డినెన్స్ నేడు 42 శాతానికి పెంచితే ఎలా చెల్లుతుందని ఆయన ప్రశ్నించారు. చట్టప్రకారం బిసి రిజర్వేషన్ల పెంపు కేంద్రం ఆమోదంతో రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో సవరణలు జరిగితేనే సాధ్యమవుతుందని చెప్పారు. అన్నీ తెలిసే కావాలని తప్పుడు హామీలు ఇచ్చి బిసిలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ఇప్పుడు పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తామని చెబుతూ సిగ్గు విడిచి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 42 శాతం రిజర్వేషన్ల మాట దేవుడెరుగు కనీసం 23 శాతం కూడా ఇవ్వలేదని అన్నారు. మంచాల మండలంలో 23 సర్పంచ్ స్థానాలకు గాను కేవలం రెండు స్థానాలు, యాచారం



మండలంలో 24 స్థానాలకు గాను కేవలం నాలుగు స్థానాలు మాత్రమే బిసిలకు కేటాయించారని ఆయన వివరించారు. డెడికేటెడ్ కమీషన్ రిపోర్టును ప్రజలముందు పెట్టకుండా ఇష్టానుసారంగా రిజర్వేషన్లు ప్రకటించి బిసి, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు న్యాయబద్ధంగా దక్కాల్సిన స్థానాలను దక్కకుండా చేశారని ఆయన విమర్శించారు. నియోజకవర్గంలో రిజర్వేషన్లలో గందరగోళం జరుగుతున్నా, బిసిలకు అన్యాయం జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే నోరు మెదపకపోవడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. అసమగ్ర రిజర్వేషన్ల విధానంపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి కనీసం చట్టం ప్రకారం ఆయా వర్గాలకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, మాజీ ఎంపిపి కృపేష్, మాజీ జెడ్పీటీసీ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో తలకు గాయమై వ్యక్తి మృతి.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణించాడు. సోమవారం సాయంత్రం 4:45 గంటలకు బొమ్మ రాజు తండ్రి లింగం 35 సంవత్సరాలు, ఎంపీ పటేల్ గూడ చెందిన వ్యక్తి ఇబ్రహీంపట్నం నుండి ఎంపీ పటేల్ గూడకు తన ఇంటికి సైకిల్ పై వెళుతుండగా, మంగళ్ పల్లి కల్లెం జంగారెడ్డి ఫంక్షన్ హాల్ సమీపంలోకి చేరుకున్నప్పుడు, అతను అతివేగంగా వాహనాన్ని నడపడం వల్ల మెయిన్ రోడ్డుపై పడిపోయాడు, దాని కారణంగా తలకు గాయమై అక్కడికక్కడే మరణించాడు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీస్ సిబ్బంది మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఇబ్రహీంపట్నం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఎస్ హెచ్ ఓ తెలిపారు.

# ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని వినతిపత్రం అందజేత

అక్షర విజేత నర్సింహులపేట



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి తెలంగాణ ఉద్యమకారులకు 240 గజాల ఇంటి స్థలము, పింఛన్ మంజూరు చేస్తామని, ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలని, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు బానోతు లాలు నాయక్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమానికి విచ్చేసిన ప్రభుత్వ విఫ్ డాక్టర్ రాం చంద్రనాయక్ కు వినతిపత్రం అందజేశారు, ఉద్యమకారుల యొక్క సాధక బాధకాలు, వారి డిమాండ్లను, సావధానంగా విన్న ప్రభుత్వ విఫ్ మీ విషయమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ముఖ్య సలహాదారు సమ్మెట సమ్మయ్య గౌడ్, మండల సలహాదారులు బొమ్మగాని వెంకన్న, ఉపాధ్యక్షులు, ఆకుతోట సాయి కృష్ణ, దూరు శ్రీ పాల్,ఓర్సు సోమయ్య, నీలం అంబరీష్ రమేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## -తెల్ల రేషన్ కార్డు ఉన్న అందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ

## -ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్

అక్షర విజేత మరిపెడ:



తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి ఇందిరమ్మ చీరల పంపిణీ చేస్తామని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అన్నారు. మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.సోమవారం మరిపెడ మండల కేంద్రం ఇండోర్ స్టేడియంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పాల్గొని చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మహిళా సంఘాలకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇచ్చిందని చెప్పారు. 'ధాన్యం కొనుగోలు రైతుల ఖాతాల్లో డబ్బుల జమలో ఇబ్బందులు లేకుండా అధికారులు చూసుకోవాలని తెలిపారు.మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్స్, బస్సులు ఇచ్చామని మంత్రి పొన్నం చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం ఎప్పుడు ప్రజల శ్రేయస్సు కోసమే ప్రజాధనాన్ని ఉపయోగిస్తుందని అందులో భాగంగానే రైతుబంధు ,రైతు బీమా ,కొత్త రేషన్ కార్డు ప్రతి ఇంటికి సన్న బియ్యం ,నిరుపేదలకు, ఇందిరమ్మ ఇల్లు ,200 యూనిట్ల ఉచిత కరెంటు మహిళలకు ఉచిత బస్సు ఇలా ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్క రూపాయి ప్రజల శ్రేయస్సు కొరకు కోసం ఉపయోగిస్తుందని ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ కూడా ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేయదని అన్నారు.

# చెరువులో దూకి గుర్తు తెలియని మహిళ ఆత్మహత్య.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని చెరువులో దూకి మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఈ గుర్తు తెలియని మహిళ ఇబ్రహీంపట్నం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది ఎవరైనా గుర్తు పడితే ఇబ్రహీంపట్నం పోలీస్ కింది నెంబర్లకు తెలియజేయగలరు. 8712571489871266 2419 పోలీసులు తెలిపారు.

# మహేశ్వరంలో మహిళ శక్తి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన డి ఆర్ డి ఓ శ్రీలత

**- మహిళా అభివృద్ధి కాంగ్రెస్ అభివృద్ధి 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు మహిళా సంఘాలకు చీరలు పంపిణీ చేసిన ఎంపీడీవో శైలజ రెడ్డి**

**- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్ , వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య**

అక్షర విజేత మహేశ్వరం



మహేశ్వరంమండలంలో ఉన్న మొత్తం సంఘాలకు ఇందిరమ్మ మహిళ శక్తి చీరలు పంపిణీ చేసిన ఎంపీడీవో శైలజ రెడ్డి,మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య,ఇంద్రమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న, ఫాక్స్ చైర్మన్ పాండు యాదవ్తాసిల్దార్ చిన్న అప్పుల నాయుడు, ఎంపీడీవో శైలజ రెడ్డి . డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ యాదయ్య, రేణుక, సతీష్, సీసీలు, మహిళా సంఘాలు పాల్గొన్నారు , ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదిరులు పాల్గొన్నారు.

విజేత



# సినిమా హాల్లో పగటి పూట దోపిడి

**రీల్ హీరోలు... రియల్ దోపిడీదారులు?**

ఇక్కడ విడ్డూరం ఏమిటంటే, తెర మీద పేదవాడి పక్షాన నిలబడి, అన్యాయాన్ని ఎదిరించే "సో కాల్డ్ హీరోలు" నిజ జీవితంలో మల్టీప్లెక్స్‌లు కట్టి పేదవాడి రక్తం తాగుతున్నారు.సమాజానికి నీతులు చెప్పే స్టార్ హీరోల థియేటర్లలోనే ఈ దోపిడీ ఎక్కువగా సాగుతోంది.

అభిమానులు తమ హీరో సినిమా అని ఆరాధనతో వెళ్తే, ఆ హీరోల థియేటర్ యాజమాన్యం మాత్రం అభిమానులను కస్టమర్లుగా మార్చేసి జేబులు గుల్ల చేస్తోంది.అందుకే 'ఐబొమ్మ' రవి హీరో అయ్యాడు.ఇలాంటి పరిస్థితుల్లోనే జనానికి "ఐబొమ్మ" (%అదీశీఎఝ%) ఒక ఆశాకిరణంలా కనిపిస్తోంది. ఇండస్ట్రీ వర్గాలు ఐబొమ్మ రవిని పైరసీ దారుడిగా, నేరస్తుడిగా చూస్తుండవచ్చు. కానీ సామాన్య జనం మాత్రం అతన్ని తమకు మేలు చేసే వాడిగానే చూస్తున్నారు.

**ఎందుకు జనం ఐబొమ్మ రవికి మద్దతు ఇస్తున్నారు?**

ఆర్థిక భారం లేదు రూ. 2000 ఖర్చు పెట్టి థియేటర్లో దోపిడీకి గురయ్యే బదులు, ఇంట్లో కూల్చుని ప్రశాంతంగా సినిమా చూసే అవకాశం కల్పిస్తున్నాడు.థియేటర్ల దోపిడీకి వ్యతిరేకంగా జనం ఎంచుకున్న పరోక్ష నిరసన ఇది.అధిక ధరలతో సామాన్యుడిని థియేటర్లకు దూరం చేసిన పాపం ముమ్మాటికీ థియేటర్ యాజమాన్యానిదే.ప్రజలు సినిమాను ప్రేమించడం మానేయలేదు, కేవలం థియేటర్ల దోపిడీని అసహ్యించుకుంటున్నారు. "ఐబొమ్మ" రవి లాంటి వారు పుట్టుకురావడానికి కారణం... థియేటర్ల యాజమాన్యం, స్టార్ హీరోల అత్యాశే.ఇప్పటికైనా ఈ "కాస్ట్లీ దోపిడీ" ఆపకపోతే, థియేటర్లు మ్యూజియంలుగా మారిపోతాయి. సామాన్యుడికి అందుబాటులో లేని వినోదం, ఎంత పెద్ద హీరోదైనా సరే... అది వృధానే! రీల్ హీరోలా? లేక ఐబొమ్మ రవినా? అసలు ప్రజల మనిషి ఎవరు? ఒకప్పుడు సినిమా అంటే సామాన్యుడి ఆనందం.. ఇప్పుడు సినిమా హాల్ అంటే ఒక భయం! ఎందుకంటే...దోపిడీ దర్బార్ టికెట్ రేటు రూ. 150 అయితే, లోపల పాప్‌కార్న్ రేటు రూ. 400.వాటర్ బాటిల్ అడిగితే అమృతం అమ్మినట్లు రేట్లు చెప్తున్నారు. సామాన్యుడి ఆకలిని క్యాష్ చేసుకునే వ్యాపారం సో కాల్డ్ హీరోలది.

తెర మీద పేదవాడి కోసం ఫైట్లు చేసే స్టార్ హీరోలు.. నిజ జీవితంలో మల్టీప్లెక్స్‌లు కట్టి, అదే పేదవాడి జేబులు గుల్ల చేస్తున్నారు. ప్రశ్నిస్తే నిర్వాహకుల నుండి దురుసు సమాధానాలు!

**అందుకే ఐబొమ్మ రవి హీరో అయ్యాడు**

వేల రూపాయలు తగలేసే బదులు, రూపాయి ఖర్చు లేకుండా ఇంట్లో వినోదాన్ని ఇస్తున్న ఐబొమ్మ రవి అంటే జనానికి అందుకే అంత అభిమానం. ఇది పైరసీ మీద ప్రేమ కాదు.. థియేటర్ల దోపిడీ మీద ఉన్న అసహ్యం.ప్రజలను దోచుకునే వారు హీరోలా? లేక ప్రజల జేబులు కాపాడేవాడు హీరోనా? మీరే చెప్పండి! థియేటర్లో పాప్‌కార్న్ రూ. 400, కూల్ డ్రింక్ రూ. 200! ఇది వ్యాపారమా? పగటి పూట దోపిడీనా?

తెర మీద నీతులు చెప్పే "సో కాల్డ్ హీరోల" థియేటర్లలోనే ఈ అరాచకం ఎక్కువ. అందుకే సామాన్యుడు థియేటర్ వదిలేసి 'ఐబొమ్మ' రవికి జై కొడుతున్నాడు.దోపిడీ ఆపండి.. లేదా థియేటర్లు మూసుకోండి!

**"దొంగలు ఏసీ గదుల్లో ఉన్నారు.. ఐబొమ్మ రవి జైల్లో ఉన్నాడు!" - థియేటర్ల దోపిడీపై తీన్మార్ మల్లన్న నిప్పులు**

సాధారణంగా రాజకీయ నాయకులు సినిమా వాళ్ల జోలికి వెళ్లడానికి భయపడతారు. కానీ, "తీన్మార్ మల్లన్న" (%వవఅఝ్ఖతీ మీఖశ్రీశ్రీఖఅఖ%) శైలి వేరు. ఎక్కడ సామాన్యుడికి అన్యాయం జరిగితే అక్కడ ఆయన గొంతు వినిపిస్తుంది. ఇప్పుడు ఆ గొంతు.. సినీ పరిశ్రమలో జరుగుతున్న "కార్పొరేట్ దోపిడీ"పై గట్టిగా నినదించింది. 'ఐబొమ్మ' (%అదీశీఎఝ%) రవి అంశంలో మల్లన్న చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో ఓ సంచలనం, సామాన్యుడి పాలిట అక్షర సత్యం.

**మల్లన్న మాటల్లో వాస్తవం: అసలు దొంగ ఎవరు?**

**ఐబొమ్మ రవి అరెస్టును ఖండిస్తూ మల్లన్న లేవనెత్తిన పాయింట్లు సూటిగా గుండెలకు తగిలాయి.**

"సినిమా టికెట్ 200.. పాప్ కార్న్ 500. ఇది దోపిడీ కాదా? ఈ దోపిడీ చేసేవాళ్లు దర్జాగా బయట తిరుగుతున్నారు. పేదవాడికి ఉచితంగా సినిమా చూపించిన వాడు జైల్లో ఉన్నాడు."

మల్లన్న అడిగిన ఈ ప్రశ్నలో ఎంత వాస్తవం ఉందో ప్రతి సామాన్యుడికి తెలుసు. చట్టం దృష్టిలో రవి చేసింది తప్పు కావచ్చు, కానీ ధర్మం దృష్టిలో చూస్తే.. ప్రజల రక్తం తాగుతున్న థియేటర్ మాఫియాది అంతకంటే పెద్ద తప్పు అనేది మల్లన్న వాదన. ప్రజల పట్ల మల్లన్న సానుభూతి ఒక కూలి పని చేసుకునేవాడు, ఒక ఆటో డ్రైవర్, లేదా చాలీచాలని జీతాలతో బ్రతికే ఉద్యోగి.. వీరు తమ కుటుంబంతో సినిమాకు వెళ్లాలంటే భయపడే పరిస్థితి ఎందుకు వచ్చింది? దీనిని మల్లన్న చాలా లోతుగా అర్థం చేసుకున్నారు."ఏసీ రూముల్లో కూర్చుని కోట్లు గడించే హీరోలకు, పేదవాడి కష్టాలు ఏం తెలుస్తాయి?" అంటూ మల్లన్న ప్రశ్నించిన తీరు పేదవాడి గుండె చప్పుడును వినిపించింది.వినోదం అనేది కొందరి ఆస్తి కాకూడదని, అది అందరికీ అందుబాటులో ఉండాలన్నది ఆయన ఆవేదన.

**దోపిడీదారులపై కన్నెర్ర**

ప్రజలను "ప్రేక్షకులు"గా కాకుండా "ఏటీఎం మిషన్లు"గా వాడుకుంటున్న థియేటర్ నిర్వాహకులపై మల్లన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రేట్లు తగ్గించండి.. పైరసీ దానంతట అదే పోతుందిఅనేది మల్లన్న లాజిక్. టికెట్ రేట్లు, స్నాక్స్ రేట్లు సామాన్యుడికి అందుబాటులో ఉంటే, వాడు క్వాలిటీ లేని ఫోన్లో

**సినిమా ఎందుకు చూస్తాడు?**

అత్యాశతో థియేటర్లను షాపింగ్ మాల్స్ లా మార్చేసి, ఇప్పుడు పైరసీ అంటూ గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందని ఆయన మండిపడ్డారు.ఇది కేవలం మద్దతు కాదు.. ఒక హెచ్చరిక!

తీన్మార్ మల్లన్న ఐబొమ్మ రవికి మద్దతు ఇవ్వడం అంటే.. నేరానికి మద్దతు ఇవ్వడం అని కాదు. అది వ్యవస్థలో ఉన్న లోపాలను ఎత్తి చూపడం. "మీ దోపిడీ ఆగేంత వరకు.. మరో రవి పుట్టుకొస్తూనే ఉంటాడు" అని చెప్పకనే చెప్పారు.సామాన్యుడి జేబులు గుల్ల చేస్తున్న బడా బాబుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన మల్లన్న వ్యాఖ్యలకు జనం బ్రహ్మరథం పడుతున్నారు. నిజమే కదా.. ప్రజల మనిషి ఎప్పుడూ ప్రజల పక్షమే ఉంటాడు.

# మహిళల అభ్యున్నతికి పెద్దపీట.

**- నియోజకవర్గానికి 92 వేల చీరలు. - మొదటి విడతలో 50 వేల ఇందిర చీరలు పంపిణీ.**

**- మహిళల ఆత్మగౌరవానికే ప్రతికగా ఇందిరమ్మ చీరలు.-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

అక్షర విజేత షాద్నగర్.

షాద్ నగర్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యాఖ్యలు.

మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం షాద్ నగర్ నియోజకవర్గం కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఆయా మండలాల అధికారుల సమక్షంలో పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళా సమాఖ్య సభ్యురాలు అదేవిధంగా మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే శంకర్ ఇందిరమ్మ చీరల పంపిణీ అట్టహాసంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జోజయ్య, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాది జెడ్పిటిసిలు తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, షాద్ నగర్ మైనార్టీ నేతలు జమ్రుద్ ఖాన్, ఎండి సర్వర్ పాషా, మొహమ్మద్ ఇబ్రహీం, మహిళా సమాఖ్య నాయకురాలు అరుంధతి రెడ్డి, రఘునాయక్, వీరేశం, జగదీశ్వరప్ప, శ్రీధర్ రెడ్డి, హరీందర్ రెడ్డి, జంగా నరసింహా యాదవ్, హాజిపల్లి సుదర్శన్ స్థానిక ఎమ్మార్వో నాగయ్య, ఎంపీడీవో బన్సిలాల్ తదితరులతో పాటు ఏపీఎం భగవంతు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. ఎలాంటి విమర్శలకు ఆస్కారం లేకుండా, తప్పిదాలు, లోటుపాట్లకు తావులేకుండా అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ అయ్యేలా పారదర్శకంగా, ప్రణాళికాబద్దంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కుటుంబ అభ్యున్నతిలో మహిళలే కీలకమని, భవిష్యత్ తరాల బాగు కోసం పిల్లలను చక్కగా చదివించాలని హితువు పలికారు. ప్రతీ మహిళకు పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ చీరలు అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో చీరల పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు 92 వేల చీరలు ప్రభుత్వం పంపిణీ చేయబోతుందని, ఇందులో మొదటి విడుదల 50 వేల చీరలు ప్రస్తుతం గ్రామీణ ప్రాంత మహిళలకు తొలి విడతలో చీరలను పంపిణీ చేస్తున్నారని, ఆయన వివరించారు. గతంలో గతంలో ప్రభుత్వం ఇచ్చిన పంటచేలా రక్షణకు కట్టుకున్నారని అలా కాకుండా ఇప్పుడు ప్రభుత్వం ఎంతో జాగ్రత్తలు



తీసుకుని సిరిసిల్ల చేనేత కార్మికుల ద్వారా చీరలను తయారు చేయించి ప్రత్యేకంగా ఇందిరమ్మ చీరలను మహిళలకు అందజేస్తున్నామని అన్నారు. నేత కార్మికులకు ఈ పనులు అప్పజెప్పినందుకు ఎంతో నాణ్యంగా చీరలు తయారు చేయడం జరిగిందని దీంతో ఆలస్యం జరిగినందుకు దసరాకు మహిళలకు చీరలు ఇవ్వలేదని ఇప్పుడు మంచి చీరలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇంకా ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర వాటిని ప్రభుత్వం మహిళల పేరుతోనే మంజూరు చేస్తోందని, మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని అన్నారు. అర్హులైన వారందరికీ చీరలు పంపిణీ జరిగేలా పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యే స్థానిక అధికారులకు సూచించారు..



## మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యం

అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే సత్యం మహిళలకు చీరల పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల నుండి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి అపూర్వ స్పందన వస్తుందని తెలిపారు.ఇందిరమ్మ చీరల పంపిణీ పట్ల మహిళల నుంచి మంచి స్పందన లభిస్తుందని, మహిళలు చీరల యొక్క రంగు,నాణ్యతల పట్ల సంతోషం తెలుపుతున్నారని తక్కువ సమయంలో ప్రభుత్వ ఆదేశాలనుగుణంగా ప్రతి గ్రామానికి ఇందిరమ్మ చీరలు అర్హులైన మహిళలకు చీరల పంపిణీ చేస్తామని తెలిపారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

మండలంలోని 27 మంది లబ్ధిదారులకు 27,03,132 రూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఎమ్మార్వో వసంత,ఎంపీడీవో స్వాతి, ఎంపీ ఓ ఆమని, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి,ఆగంతపు రవళి,పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి,బత్తిని శ్రీనివాస్,దార%శీ% ఆది రెడ్డి,వెలుమా లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శనిగారపు తిరుపతి,ముత్యం శంకర్,ముత్యాల రామలింగ రెడ్డి, మేక లక్ష్మణ్,కంచర్ల లక్ష్మణాచారి,అల్లూరి రాజేశ్వర్ రెడ్డి,సతీష్ రెడ్డి,వీరభతిని ప్రతాప్,ఆగంతపు వంశీ,సంత ప్రకాష్ రెడ్డి,నరసింహారెడ్డి,తిరుపతిరెడ్డి, పాత్రలో మారంపల్లి గంగాధర్,శ్రీకాంత్,బండి రవి,నులుగొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు పరిమాణాన్ని 9 క్వింటాళ్లకు పెంచండి

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కు పత్తి రైతుల వినతి**

**మీ సాయం జన్మలో మర్చిపోలేను**

**బండి సంజయ్ ను కలిసి కృతజ్ఞతలు తారవ్వ**

అక్షర విజేత: హుస్నాబాద్:

పత్తి కొనుగోలు పరిమాణాన్ని 7 నుండి 9 క్వింటాళ్లకు పెంచి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ హుస్నాబాద్ నియోజకవర్గ పత్తి రైతులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారు.సోమవారం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వచ్చిన బండి సంజయ్ ను పత్తి రైతులు కలిసి ఈ మేరకు వినతి పత్రం అందించారు.వాతావరణ పరిస్థితులు, నీటి సమస్యలు, మార్కెట్ అస్థిరతవల్ల తాము తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కేంద్ర మంత్రి ద్రుష్టికి తీసుకెళ్లారు. ఈ తరుణంలో ఎకరాకు 7 క్వింటాళ్లను మాత్రమే పత్తిని కొనుగోలు చేసేలా సీసీఐ నిర్ధారించడంవల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర పత్తి రైతుల సంక్షేమం కోసం చొరవ తీసుకుని తక్షణమే సీసీఐ ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి ఈ విషయంపై సీసీఐ అధికారులు, సంబంధిత శాఖ మంత్రి ద్రుష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు.మరోవైపు హుస్నాబాద్ ఆసుపత్రికి వచ్చిన బండి సంజయ్ ను ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పండించిన వడ్లన్నీ కొట్టుకుపోవడంతో కన్నీరు మున్నీరైన రైతు తారవ్వ కలిశారు. తారవ్వకు నష్టం జరిగిందని తెలిసిన వెంటనే బండి సంజయ్ ఆరోజు ఢిల్లీ నుండి తారవ్వకు ఫోన్ చేసి బాధపడొద్దని తక్షణ సాయంగా రూ.50 వేలు పంపిస్తున్నట్లు భరోసా ఇచ్చారు. ఆ మరుసటి రోజే బీజేపీ నేతల ద్వారా తారవ్వకు రూ.50 వేల సాయం అందించారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ ను కలిసిన తారవ్వ 'సంజయన్నా...దేవుడిచ్చిన అన్నవు నువ్వు. మీ సాయం జన్మలో మర్చిపోలేను. ఆరోజు పంట నష్టపోయి పుట్టెడు దు:ఖంలో ఉంటే ఫోన్ చేసి భరోసా ఇచ్చినవ్. సాయం చేసినవ్. నువ్వు నిండా నూరేళ్లు సల్లగా ఉండాలి అని కృతజ్ఞతలు తెలిపారు.

